ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -237 | పేజీలు - 13 | వెల - 03/- | ఆదివారం 7 డిసెంబర్ 2025

## సిరీస్ కైవసం

### వైజాగ్ వన్డేలో టీమిండియా ఘన విజయం...

- మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్
- అజేయ సెంచరీతో చెలరేగిన యశస్వి జైస్వాల్
- చెరో నాలుగు వికెట్లతో సత్తా చాటిన కుల్దీప్, ప్రసిద్ధ్ కృష్ణ



2లో.

## రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదు

- ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనన్న నిర్మలా సీతారామన్
- డాలర్ తో పోలిస్తే రికార్డు స్థాయిలో పడిపోయిన రూపాయి విలువ
- సమీప భవిష్యత్తులో రూ.91 మార్క్ తాకనుందని అంచనా



# పరకామణి చోరీ చిన్న దొంగతనమా?

### శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు

- పరకామణి దొంగతనం చిన్నది ఎలా అవుతుంది
- దానిని సెటిల్‌మెంట్ ఎలా చేస్తారు
- జగన్‌కు దేవుడన్నా లెక్కలేకుండా పోయింది
- జగన్ మూలంగా మాఫియాలు తయారయ్యారు
- శాంతిభద్రతలపై రాజీపడేది లేదు
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::** శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా మిగతా 2లో...



## ఇండిగోపై కేంద్రం కన్నెర్ర..

### సీఈఓ తొలగింపు, భారీ జరిమానాకు యోచన..!

- పైలట్ల విశ్రాంతి నిబంధనల అమలులో గందరగోళం
- భారీ జరిమానాతో పాటు విమానాల సంఖ్య తగ్గింపునకు యోచన
- కొత్త నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేసిన ప్రభుత్వం
- సంక్షోభంపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశం

2లో.





## హిల్ట్ పాలసీపైతెలంగాణ హైకోర్టు స్టేకు నిరాకరణ..

### ఇది కేవలం విధానపరమైన ప్రకటనేనన్న ప్రభుత్వ వాదనతో ఏకీభావం

- కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు
- కాలుష్య పరిశ్రమల తరలింపుకే పాలసీ తెచ్చామన్న అడ్వకేట్ జనరల్
- మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమంటూ పిటిషనర్ల ఆందోళన



2లో.

## గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

- -పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి
- - గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- -ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి
- -ఉప ముఖ్యమంత్రి, మంత్రిపవన్ కళ్యాణ్

అమరావతి**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::** అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివ ృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రిపవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన మిగతా 2లో...



## ఏపీలోని పట్టణాలకు రూ. 281 కోట్లు..

- ఏపీలోని పట్టణాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు
- రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల
- మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల వినియోగం




2లో.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ నేతలకు ఎదురుదెబ్బ

- చెవిరెడ్డి భాస్కరరెడ్డి సహా నలుగురి బెయిల్ పిటిషన్ల కొట్టివేత
- నిందితులకు డిసెంబర్ 19 వరకు రిమాండ్ పొడిగించిన ఏసీబీ కోర్టు
- దర్యాప్తు దశలో బెయిల్ ఇస్తే కేసు ప్రభావితమవుతుందని ప్రాసిక్యూషన్ వాదన



2లో.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

### ఏరియల్ సర్వే నిర్వహించిన సిఎం రేవంత్

హైదరాబాద్,**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏరియల్ వ్యూ ద్వారా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. మిగతా 2లో...




## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

### ఐదుగురు ఏపీ భక్తుల మృతి



# ఇండిగోపై కేంద్రం కన్నెర్ర..

న్యూఢిల్లీ,**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::**
దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగోపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పైలట్ల విశ్రాంతి సమయానికి సంబంధించిన కొత్త నిబంధనల అమలులో గందరగోళం సృష్టించి, దేశవ్యాప్తంగా భారీగా విమానాలను రద్దు చేసినందుకు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను పదవి నుంచి తొలగించాలని ఆ సంస్థను కోరాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం.ఇండిగో వైఫల్యం కారణంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైన నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆ సంస్థ అధికారులను ఇవాళ సాయంత్రం సమావేశానికి పిలిపించింది. సంస్థపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని, ఇందులో భాగంగా భారీ జరిమానా విధించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇండిగో నిర్వహించే విమానాల సంఖ్యను తగ్గించడం ద్వారా దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థకు గట్టి సంకేతాలు పంపాలని యోచిస్తోంది.పైలట్లకు సుదీర్ఘ విశ్రాంతి కల్పించేందుకు ఏవియేషన్ రెగ్యులేటర్ తీసుకొచ్చిన కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలకు అనుగుణంగా అవసరమైన పైలట్ల సంఖ్యను ఇండిగో యాజమాన్యం తప్పుగా అంచనా వేసింది. దీంతో ఒక్కసారిగా పైలట్ల కొరత ఏర్పడి, దేశీయ సర్వీసులను నడపడంలో సంస్థ తీవ్రంగా విఫలమైంది.ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ప్రస్తుతానికి ఈ కొత్త ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేసింది. మూడు రోజుల్లో పరిస్థితి చక్కబడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సంక్షోభంపై ఉన్నత స్థాయి విచారణకు కూడా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# హిల్ట్ పాలసీపైతెలంగాణ హైకోర్టు స్టేకు నిరాకరణ..

**ఇది కేవలం విధానపరమైన**

**ప్రకటనేనన్న ప్రభుత్వ వాదనతో ఏకీభావం**

హైదరాబాద్ **డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::**
హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్‌ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్‌ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

# పరకామణి చోరీ చిన్న దొంగతనమా?

**(మొదటి పేజి తరువాయి)**
తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు.సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.

# రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదు

**ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనన్న నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ,**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::**
అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90 కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ.. రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు.భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి.

# ఏపీలోని పట్టణాలకు రూ. 281 కోట్లు..

**ఏపీలోని పట్టణాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు**

అమరావతి,**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::**
ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది.ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు.

ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

# గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

**(మొదటి పేజి తరువాయి)**
యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ లతో ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న శ్రీ సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న శ్రీ సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు.

శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపోవద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

- ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలి. ఏజెన్సీలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుదలతో పాటు దానికి తగిన అనుసంధాన పనులు ఉపాధి పనుల్లో భాగంగా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఇది గిరిజనులకు ఉపాధి కల్పనతో పాటు గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తుల పెంపుదలకు ఎంతో తోడ్పాటునిస్తుంది. కాఫీ పంటలతో పాటు ఏజెన్సీలో అనువుగా ఉండే పంటలను పండించేలా కృషి చేయాలి.

- ప్రకృతిని రక్షిస్తూ పర్యాటకం పెంపుదల చేయాలి

ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకం పెంపుదల ప్రధానం. ప్రతి ఒక్కరిరీ నేడు పర్యాటకం మీద ఆసక్తి పెరుగుతోంది. ఎకో టూరిజం అనేది ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రంగం. దీన్ని అందింపుచ్చుకోవాలి. సహజమైన ప్రకృతి సంపదకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా ఎకో టూరిజం పెంపుదలపైన గిరిజనులకు తగిన అవగాహన కల్పించాలి. యువతకు టూరిజం వల్ల వచ్చే లాభాలు, పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా అందే ఆదాయం మీద చైతన్యం కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సంపాదించే మార్గాలను వారికి చెప్పాల్సిన అవసరం ఉంది. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుంది.

గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదాం. సమన్వయంతో యంత్రాంగం ముందుకు సాగితే కచ్చితంగా గిరిజనుల బతుకు చిత్రాలు మారుతాయి. దీనికి అనుగుణంగా పకడ్బందీ ప్రణాళికను సిద్ధం కావాలి. దీనికి ఎల్లపుడూ ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రివర్యుల వద్ద చర్చించారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

## ఐదుగురు ఏపీ భక్తుల మృతి

అమరావతి,**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::** : తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

# వైజాగ్ వన్డేలో టీమిండియా ఘన విజయం...

**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::**
దక్షిణాఫ్రికాతో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో టీమిండియా జయభేరి మోగించింది. విశాఖపట్నం ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో సఫారీ జట్టును చిత్తు చేసి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డేలో భారత్ నెగ్గగా, రెండో వన్డేలో దక్షిణాఫ్రికా గెలిచింది. దీంతో ఇరు జట్లకు కీలకంగా మారిన ఆఖరి మ్యాచ్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది.271 పరుగుల లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ అద్భుతమైన శుభారంభాన్ని అందించారు. రోహిత్ శర్మ (75) దూకుడుగా ఆడగా, యశస్వి జైస్వాల్ (116 నాటౌట్) అజేయ సెంచరీతో కదం తొక్కాడు. జైస్వాల్ స్కోరులో 12 ఫోర్లు, 2 సిక్సులు ఉన్నాయి. రోహిత్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 65 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 39.5 ఓవర్లలో కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది.అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, దక్షిణాఫ్రికాను 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ చేసింది. సఫారీ జట్టులో ఓపెనర్ క్వింటన్ డి కాక్ (106) సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. కెప్టెన్ బవుమా (48) ఫర్వాలేదనిపించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో నాలుగు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించారు. అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

**(మొదటి పేజి తరువాయి)**
రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 వ తేదీల్లో రైజింగ్ గ్లోబల్ సమిట్ జరగనుంది. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. మొత్తం 27 సెషన్లు ఉంటాయి. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుంది. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుంది. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుంది. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ ప్రారంభం అవుతుంది. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.

---------

# యువతను దోచుకుంటున్నారు

**విద్యావ్యవస్థ నాశనం అవుతున్నాయి**

**నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోం**

**ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**అకడమిక్ కన్సల్టెంట్ల నియామకాలపై స్టే**

అమరావతి,**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::** తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల తాత్కాలిక నియామకాలపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. యువతను దోచుకుంటున్నారని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఘాటుగా స్పందించింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. రిజర్వేషన్ నిబంధనలు పాటించట్లేదని, చట్టంలో లేని పోస్టులను భర్తీ చేస్తున్నారని కోర్టు పేర్కొంది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో

# వైసీపీ నేతలకు ఎదురుదెబ్బ

**చెవిరెడ్డి భాస్కరరెడ్డి సహా నలుగురి బెయిల్ పిటిషన్ల కొట్టివేత**

**నిందితులకు డిసెంబర్ 19 వరకు రిమాండ్ పొడిగించిన ఏసీబీ కోర్టు**

**దర్యాప్తు దశలో బెయిల్ ఇస్తే కేసు ప్రభావితమవుతుందని ప్రాసిక్యూషన్ వాదన**

అమరావతి,**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్)::**
ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి న్యాయస్థానంలో మరోసారి నిరాశే ఎదురైంది. ఆయనతో పాటు మరో ముగ్గురు నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను విజయవాడ ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. అదే సమయంలో వీరి జ్యుడీషియల్ రిమాండ్‌ను ఈ నెల 19వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్ నాయుడు, బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై న్యాయాధికారి భాస్కరరావు విచారణ చేపట్టారు. ఈ దశలో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తుపై ప్రభావం పడుతుందని ప్రాసిక్యూషన్ తరఫున జేడీ రాజేంద్రప్రసాద్ వాదనలు వినిపించారు. నిందితుల పాత్రపై లోతుగా విచారణ జరుపుతున్నామని, కీలక ఆధారాలు సేకరించాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.అలానే, నిందితుల రిమాండ్ గడువు ముగియడంతో పోలీసులు వారిని విజయవాడ, గుంటూరు జైళ్ల నుంచి కోర్టులో హాజరుపరిచారు. ప్రాసిక్యూషన్ అభ్యర్థన మేరకు వారికి డిసెంబర్ 19 వరకు రిమాండ్ పొడిగిస్తూ జడ్జి ఉత్తర్వులిచ్చారు. అనంతరం వారిని తిరిగి కారాగారాలకు తరలించారు. ఇదే కేసులో బెయిల్‌పై ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డి, పైలా దిలీప్ కోర్టుకు హాజరు కాలేదు. వారి తరఫు న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ వేశారు.



ఇదే కేసులో మనీ రూటింగ్ ఆరోపణలతో అరెస్టయిన రోణక్ కుమార్‌కు జైల్లో ఇంటి భోజనం, దోమతెర ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోరారు. దీనిపై ప్రత్యేకంగా పిటిషన్ దాఖలు చేయాలని సూచించిన న్యాయమూర్తి, విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

ప్రజా రిపబ్లిక్
ఆదివారం 7 డిసెంబర్ 2025

# ఆర్జీఎం లో అంతర్జాతీయ స్థాయి ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం ప్రారంభం- డైరెక్టర్ మిద్దె శివరాం.

## స్టేడియం ను ప్రారంభించిన అర్జున అవార్డు గ్రహీత చేతన్ ఆనంద్.

**పాణ్యం,ప్రతినిధి డిసెంబరు, 6 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
పాణ్యం మండలం లోని ఆర్జీయమ్ ఇంజనీరింగ్ కళాశాల లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం ను ప్రఖ్యాత భారత బ్యాడ్మింటన్ ఆటగాడు, అర్జున అవార్డు గ్రహీత, మాజీ జాతీయ ఛాంపియన్ బి. చేతన్ ఆనంద్ శనివారం ప్రారంభించారు. చేతన్ ఆనంద్ 4 సార్లు జాతీయ ఛాంపియన్ గా మరియు 3 సార్లు దక్షిణాసియా క్రీడల పురుషుల సింగిల్స్ ఛాంపియన్, గా కెరీర్‌లో అత్యుత్తమ ప్రపంచ ర్యాంకింగ్ 10 సాధించి బ్యాడ్మింటన్ లో భారత్ కీర్తి ని చాటి చెప్పిన చేతన్ ఆనంద్ ఒలింపిక్స్ మరియు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లతో సహా అనేక



అంతర్జాతీయ టోర్నమెంట్లలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు ఈ సందర్భంగా చేతన్ ఆనంద్ మాట్లాడుతూ ఆర్జీఎం విద్యాసంస్థలు ఎన్నో వ్యప్రయాసల కోర్చి అంతర్జాతీయ స్థాయిలో ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో బ్యాడ్మింటన్ క్రీడాకారులు పుట్టుకొస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఆర్జీఎం విద్యాసంస్థల ఎండిఎం శివరామ్ డీన్ డాక్టర్ డి వి అశోక్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి జయ చంద్ర ప్రసాద్,శాంతి రాం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రమణ్యం, శాంతి రాం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ సి మధుసూధన చెట్టి, కళాశాల అధ్యాపకులు జెఎన్టీయూ అనంతపూర్ స్థాయిలో బెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ అవార్డు గ్రహిత పి వెంకటేష్,శాంతిరామ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నుండ ఫిజికల్ డైరెక్టర్లు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి కొనసాగించాలి



**చిప్పగిరి , డిసెంబర్, 6, (రిపబ్లిక్ న్యూస్)** డాక్టర్ బాబాసాహెబ్ బి. ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి కొనసాగించాలని ఈ తరం తప్పనిసరిగా రాజ్యాంగ రచనలు అంబేద్కర్ ఆయన బృందం పాటించిన విలువలు గురించి తెలుసుకోవాలని ఆ స్ఫూర్తిని అందిపుచ్చు కోవాలని చిప్పగిరి జనసేన మండల అధ్యక్షుడు కే .చిరంజీవి తెలిపారు, శనివారం బి.ఆర్. అంబేద్కర్ 70 వ వర్ధంతి సందర్భంగా చిప్పగిరి బస్టాండ్ నందు అంబేద్కర్ విగ్రహానికి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు జి. ఎస్. నెట్టికంటయ్య అధ్యక్షతన తో విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాట్లాడుతూ విశాల భారత దేశంలో సామాజిక సంస్కరణలకు పాదుకోల్పిన మహానీయుడు బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ అని రాజ్యాంగాన్ని రూపకల్పనల్లో మూల స్తంభం గా నిలిచిన అంబేద్కర్ గారికి హృదయపూర్వకంగా అంజలి ఘటి స్తున్నానని, అణగారిన వర్గాలకు, మహిళ, కార్మిక వర్గాలకు, చట్టబద్ధమైన హక్కులు లభించాయి అంటే మన రాజ్యాంగంలో అంబేద్కర్ పొందు పరచిన అంశాలే కారణమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా69వ డాక్టర్ బీ.ఆర్ అంబెడ్కర్ వర్ధంతి వేడుకలు

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 6,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు పట్టణం డా. బీ ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ బారికి చంద్రశేఖర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆనాడు అంబెద్కర్ వ్రాసిన రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రతి ఒక్కరికి అందించడానికి, వారి వారి హక్కులను వారు వినియోగం చేసుకోవాలి అప్పుడే అంబెద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగానికి విలువ ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, అతిథులుగా బి.సి ఆర్.యస్ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్, నవ్యాంధ్ర యం.ఆర్.పి.యస్. అజీజ్, సురేష్, నవ్యాంధ్ర యం.ఆర్.పి.యస్ బతుకమ్మ, గుల్లరాజు పాల్గొని విజయవంతం చేశారు



# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు బిజెపి నాయకులు ఘన నివాళి

**ఘనంగా డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ వర్ధంతి వేడుకలు**

**మంత్రాలయం, డిసెంబర్, 6,(రిపబ్లిక్ న్యూస్):**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ కి ఎమ్మిగనూరులో ఘన నివాళులర్పించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్ పూలమాల వేసి, ప్రగాఢ గౌరవాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గురురాజు దేశాయ్ మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన వేసిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు. రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు



హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు లలిత్ జైన్ , మాజీ కౌన్సిలర్ శిల్పి బాస్కర్, బిజెపి నాయకురాలు పద్మవతి, ఎల్ఎల్ సి కలవ చైర్మన్ రామన్నగౌడు, బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బి ఎల్ నారాయణ, ఎమ్మిగనూరు పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి రాంచరణ్, కురువ బడే సాబ్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి, గాజుల



సురేంద్ర 29 వార్డు ఇంచార్జీ, సీనియర్ బిజెపి నాయకులు మెకానిక్ శ్రీను, కాసిం నాయుడు 6వ వార్డు ఇంచార్జ్, మజూర్ లోకేష్ మాజీ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు, ఎస్ సి కాలనీ బిజెపి నాయకులు కె శివ, దానియేల్, విక్టర్, మైనారిటీ నాయకులు అబ్దుల్, గని, మరియు బిజెపి సోషల్ మీడియా కన్వినర్ దండు వీరేష్, బీజేపీ శ్రేణులు, అంబేద్కర్ అభిమానులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పిపిపి విధానానికి వ్యతిరేకంగా వైసీపీ పోరాటం





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 6,(రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు ఇంచార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకుపీపీపీ విధానానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటంలో భాగంగారాష్ట్ర మేధావుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి గారి అధ్యక్షతన నందవరం మండలం కనకవీడు, నందవరం మేజర్ పంచాయితీ యస్సి కాలనీలో మరియు గోనెగండ్ల మండలం గోనెగండ్ల గ్రామ మేజర్ పంచాయతీ 2వ వార్డ్ లో ప్రతి గడపకు వెళ్లి కోటి సంతకాల సేకరణను విజయవంతంగా పూర్తి చేసి ఈ రోజు ఎమ్మిగనూరులో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు %ు% రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారికి పుస్తకాలను అందజేశారు ప్రజల హక్కుల కోసం%ా% పార్టీ సిద్ధాంతాల కోసమ్ నాయకులు చూపిన ఈ కట్టుబాటు, నిబద్ధత నిజంగా అభినందనీయం ఇది ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల ఐక్యతకు, వైస్సార్సీపీ పార్టీ పై ప్రేమకు నిదర్శనం. ఈ కార్యక్రమం లో నందవరం నాయకులు జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి శావల బజ్జి బాబు,శావలా శాంతిరాజు,పరంపోగు ఆదామ,వరాలు అబ్రహాము, చింటూగోనెగండ్ల నాయకులు కొండల భాషా బందే నవాజ్, కొండల కాసిం వలి, పాముల సలాం, బేతాళ నబి, కందనాతి మాలాంగ్, పనకట్ల ఉస్మాన్, కొండల వలి, కొండల హుస్సేన్ కొండల బ్రదర్స్ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

## డీఐజి కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రతి శనివారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు
- జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత ప్రచారం



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 6)**
రహదారి ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా ప్రతి శనివారం ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డీఐజి డా. కోయ ప్రవీణ్ ఐపీఎస్ మరియు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సంబంధిత పోలీసు



అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వాహనదారులు రహదారి భద్రత నిబంధనలు కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు.ఈ క్రమంలో ఈ రోజు జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ పరిధుల్లో పోలీసులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు.మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.కర్నూలు పట్టణంలోని బుధవారపేట కోట్ల స్మారక భవనం వద్ద పై కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ నేతృత్వంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నివాళులు







**పాములపాడు డిసెంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో %TNTUC% మండల అధ్యక్షుడు జడల నాగరాజు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాములపాడు %SI% సురేష్ సార్ గారు మరియు %ఆజ్నా% విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు గారు, మండల తెలుగుయువత అధ్యక్షుడు కరీంభాష,%MSP% మండల అధ్యక్షుడు జడల శ్రీనివాసులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాములపాడు మండల సబ్ ఇన్స్పెక్టర్ %SI% సురేష్ బాబు సార్ గారు,%DVMC% మెంబర్ నాగరాజు గారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలను సాధించడానికి క ృషి చేయాలని విద్యా, విజ్ఞానం తోనే సమాజంలో అంబేద్కర్ గారు కోరుకున్న మార్పు సమాజంలో వస్తుందని వార కొనియాడారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం సమానత్వం సామాజిక న్యాయం భావజాలాలను నాటి.అభివ ృద్ధి చేస్తున్నది భారత రాజ్యాంగమే. రాజ్యాంగం భారతదేశపు అత్యంత ప్రాధాన్యత కలిగిన గొప్ప జీవ రచన అని వారన్నారు విభిన్నమైన విశ్వాసాలను కులాలను సంస్కృతులను భాషలను నమ్మకాలను వైఖరులను అలవాట్లను ఒక సమాఖ్యలో నడిపిస్తున్నది భారత రాజ్యాంగమే అని వారన్నారు. మన భవిష్యత్తు తరాలు క్షేమంగా జీవించడం కోసం రాజ్యాంగాన్ని దానితోపాటు దాని లక్ష్యాలను మనం కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా



తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల %SC% సెల్ ఉపాధ్యక్షుడు జడల రవీంద్ర, లింగాల జయరాజు, లింగాల రమేష్, మద్దిలేటి, వెంకట సుబ్బయ్య, ఖాజా, శివ, సాయి, కిషోర్, ప్రశాంత్, రామన్న, లక్ష్మన్న, సుశాంత్, రమణ, రత్నం, మధు, సిద్ద తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులను కించపరిచి మాట్లాడిన మార్కాపురం ఎమ్మెల్యే

# కందుల నారాయణరెడ్డిని అరెస్టు చేయాలి

-నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు

-టికూటమి ప్రభుత్వం గెలవడానికే నాయి బ్రాహ్మణ ఓట్లు కావాలంటే-

వారి మనోభావాలు దెబ్బతీసిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలిలి

ఎక్కడైతే ప్రెస్ మీట్ పెట్టారో అక్కడి నుండే నాయి బ్రాహ్మణులకు క్షమాపణ చెప్పాలి

**పాములపాడు డిసెంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడులోని, సేవా భారతి (వై.ఆర్.డి.ఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సేవా సమితి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎం.వెంకట రమేష్ మాట్లాడుతూ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రతిపక్ష పార్టీ కోటి సంతకాల సేకరణ గురించి మాట్లాడుతూ పనిలేని మంగలోడు అనే పదం మాట్లాడి నాయి బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే




గత రెండు నెలల కిందట ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి పార్టీ చలో మెడికల్ కాలేజ్ గురించి మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కూడా నాయి బ్రాహ్మణులకు కించపరుస్తూ మాట్లాడడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులను కించపరుస్తూ మాట్లాడుతున్న ఎమ్మెల్యేలను చూసి చూడనట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు ఉండడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ పార్టీ గెలవడానికి నాయి బ్రాహ్మణుల ఓట్లు అవసరం, పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి ఎమ్మెల్యేలు నాయి బ్రాహ్మణ కులాన్ని కించపరుస్తూ మాట్లాడుతుంటే మా మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసే ఎమ్మెల్యేలపై, నాయకులపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాగే మళ్లీ జరిగిందంటే ఆ ఎమ్మెల్యేలకు ఓట్లతో బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రసాద్, శ్రీరాములు, వెంకటక ృష్ణ, శేషన్న, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# హెూంగార్డుల సేవలు అభినందనీయం

## ఎస్పీ విక్రాంత్ పాటిల్ -63వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 6)**
కర్నూలు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 63వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా సాయుధ హెూంగార్డుల ప్లటూన్ల నుంచి ఎస్పీ విక్రాంత్ పాటిల్ గౌరవ వందనం స్వీకరించి, అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో ప్లటూన్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎస్పీ , పోలీసులతో సమానంగా శాంతి భద్రతల పరిరక్షణలో హెూంగార్డులు నిర్వర్తిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. 1963లో ఆవిర్భవించిన హెూంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.
సాధారణ విధుల నుంచి క్లిష్టతర విధుల వరకు అన్ని విభాగాలలో హెూంగార్డులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అంకితభావంతో, పారదర్శకతతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణతో వ్యవహరిస్తూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని హెూంగార్డులను కోరారు. అనంతరం హెూంగార్డుల కోసం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో విజయం సాధించిన సిబ్బందికి ఎస్పీ బహుమతులు అందజేశారు. ఇక పదవీ విరమణ పొందిన శ్రీనివాస శెట్టి, శేషమ్మ, వీరమ్మ, హసినా బేగం అనే నలుగురు హెూంగార్డులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి, ఒక్కొక్కరికి రూ. 2 లక్షల కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, హెూంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ శ్రీమతి స్రవంతి, సీఐలు మధుసూదన్ రావు, చంద్రబాబు నాయుడు, నాగరాజా రావు, మన్సూరుద్దీన్, ఆర్ఐలు పోతల రాజు, జావేద్, నారాయణ, ఆర్అస్ఐలు మహేశ్వర రెడ్డి, హుస్సేన్, ప్రదీప్, కల్పన, మహాలక్ష్మి, పోలీసు మరియు హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**మున్సిపల్ అధికారులతో సమీక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రణాళికలు**

**-కేంద్ర, రాష్ట్ర పథకాలతో సమగ్ర అభివృద్ధి**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 6)**
కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.
శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ సహా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో స్మార్ట్ సిటీ అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి అవసరమైన దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాటి అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మౌలిక వసతుల విస్తరణపై ముందస్తు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగిస్తూ త్రాగునీటి నిరంతర సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, పచ్చదనం పెంపు, పార్కుల అభివృద్ధి, రవాణా సదుపాయాల మెరుగుదల, ఔటర్ రింగ్ రోడ్డు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, కేసీ కెనాల్, తుంగభద్ర, హంద్రీ నదుల పరిశుభ్రత వంటి అంశాలను ప్రణాళికల్లో చేర్చాలని అధికారులకు సూచించారు.
అమృత్, జలశక్తి, పీఎం గతి శక్తి, స్వచ్ఛ భారత్, స్వదేశ దర్శన్, నేషనల్ గ్రీన్ ఎయిర్ వంటి కేంద్ర పథకాల నుంచి నిధులు సమీకరించేలా శాఖల మధ్య సమన్వయంతో డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు ( డి పి ఆర్) సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు.
మార్చి నెలాఖరులోపు అన్ని డీపీఆర్‌లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ ప్రణాళికల రూపకల్పనలో మంత్రి టీజీ భరత్, ఇన్‌చార్జి మంత్రి, ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచనలను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, టీపీఎస్ అంజాద్ బాషా, డీఈలు గిరిరాజ్, పవన్, కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ మనిషి నుంచి మనిషికి వ్యాపించదు

**-పజలు భయపడాల్సిన అవసరం లేదు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**జిల్లాలో 44 పాజిటివ్ కేసులు -39 మంది డిశ్చార్జ్ - అప్రమత్తతతో పూర్తిగా నయం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 6)**
స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి స్పష్టం చేశారు.
శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో స్క్రబ్ టైఫస్ వ్యాధిపై వైద్య బృందంతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి వ్యాప్తి, నియంత్రణ చర్యలపై కలెక్టర్ ఆరా తీశారు.
జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు వివరించిన వివరాల ప్రకారం, నవంబర్ నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 44 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, వీరిలో 39 మంది రోగులు పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రస్తుతం 5 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ తీవ్రమైన వ్యాధి కాదని, తక్షణ చికిత్సతో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ వ్యాధి ఒరియెంటియా సుట్సుగాముషి అనే బ్యాక్టీరియా వల్ల కలుగుతుందని వివరించారు. మైట్ అనే సూక్ష్మ కీటక కాటు వల్ల ఈ వ్యాధి వస్తుందని, శరీరంపై ఏదైనా కాటు గాయం కనిపిస్తే వెంటనే సమీపంలోని పీహెచ్‌సీకి వెళ్లి చికిత్స పొందాలన్నారు. అధిక జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, దద్దుర్లు, కాటు దగ్గర నల్లరంగు పట్టు (ఎస్కార్) వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప పీహెచ్‌సీ లేదా యూపీహెచ్‌సీని సంప్రదించాలని సూచించారు.
జీజీహెచ్ కర్నూలులో నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందిస్తామని కలెక్టర్ తెలిపారు.
రైతులు పొలాల్లో, పొదల్లో పనిచేసే సమయంలో పూర్తి చేతులు ఉన్న షర్టులు, ప్యాంట్లు, రబ్బరు బూట్లు ధరించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ డా.శ్రీరాములు, చిన్నపిల్లల విభాగం హెచ్‌వోడీ డా.విజయానంద్ బాబు, పల్మనాలజీ హెచ్‌వోడీ డా.శ్రీకాంత్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఉమాదేవి తదితర వైద్య బృందం పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

**కొండారెడ్డి బురుజు, కలెక్టరేట్ క్యాంటీన్లలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 6)**
కర్నూలు నగరంలోని అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ నిర్వాహకులకు ఆదేశించారు.
శనివారం కొండారెడ్డి బురుజు, కలెక్టరేట్ అన్న క్యాంటీన్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, తాగునీటి వసతులు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, ముడి పదార్థాల నిల్వ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం రిజిస్టర్‌లో తనిఖీ వివరాలను నమోదు చేసి అవసరమైన సూచనలు అందజేశారు. ప్రతిరోజూ ఆహార నాణ్యతను పరిశీలించి నివేదికలు సమర్పించాలని నోడల్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వంటకు ఉపయోగించే ముడి పదార్థాలు ఎల్లప్పుడూ తాజాగా ఉండాలని, పాతవి గుర్తించిన వెంటనే తొలగించాలని ఆదేశించారు. వంటశాలలో ఉపయోగించే పాత్రలు, వంట సామగ్రి, ప్లేట్లు, గ్లాసులను ప్రతి సారి వాడకానికి ముందు, తరువాత పూర్తిగా శుభ్రం చేయడం తప్పనిసరి అని తెలిపారు. శుద్ధి చేసిన నీటినే వంటకు మరియు తాగడానికి వినియోగించాలని, నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. సిబ్బంది గ్లౌవ్స్, క్యాప్, హెయిర్‌నెట్‌లను తప్పనిసరిగా ధరించాలని, చేతుల పరిశుభ్రతపై నిరంతరం దృష్టి పెట్టాలన్నారు.
వినియోగదారుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కూర్చునే సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. మెనూలో పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను మాత్రమే అందించాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

## ఏ.కోడూరులో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**బండి ఆత్మకూరు, డిసెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):–**
భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఘన నివాళి అర్పించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని మండలంలోని ఏ.కోడూరులో గ్రామ సర్పంచ్ మన్నే జ్ఞాన భరణం, భారత ఆర్మీ విశ్రాంత సైనికుడు నాగరాజు విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు , స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఆయన వర్ధంతికి గుర్తుగా గ్రామ సర్పంచ్ స్పెషల్ పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలపై యుద్ధమే

**-డీఈఓ శామ్యూల్ పాల్**

**వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతుల పరిశీలన**

**కోడుమూరులో తరగతులకు ఆకస్మిక తనిఖీ**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 6)** కర్నూలు జిల్లాలో ప్రారంభమైన వందరోజుల ప్రణాళికను విజయవంతం చేయాలంటే పదో తరగతి ఫలితాలపై ప్రతి ఉపాధ్యాయుడు యుద్ధం చేయాల్సిందేనని జిల్లా విద్యాశాఖాధికారి వై. శ్యామ్యూల్ పాల్ అన్నారు. ఎన్ని సంక్లిష్టతలు ఎదురైనా విద్యార్థులను ఉత్తీర్ణులు చేయాలనే లక్ష్యంతో శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం కోడుమూరు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి స్టడీ అవర్స్ తరగతులను డీఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా బోధన జరగాలని, మానసిక ఒత్తిడిని తగ్గిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు నిరంతరం హాజరవ్వడంతో పాటు, స్టడీ అవర్స్ సమయంలో కూడా క్లిష్టమైన అంశాలను నేర్చుకునేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశనం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.
షెడ్యూల్ ప్రకారం బోధన పకడ్బందీగా జరగాలని, జ్ఞానాత్మక బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా గణితం, ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులకు అదనపు సమయం కేటాయించాలని సూచించారు. భాషలను నిర్లక్ష్యం చేయకుండా సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయులతోనూ, విద్యార్థులతోనూ డీఈఓ వేర్వేరుగా సమావేశమై వారి సందేహాలను నివృత్తి చేశారు.

# మహిళలకు స్ఫూర్తి ప్రధాత డా. అంబేద్కర్

**కర్నూలులో 69వ వర్ధంతి ఘనంగా నిర్వహణ - పట్నం రాజేశ్వరి**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 6)** మహిళలకు నిజమైన స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. డా. బాబాసాహేబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కర్నూలు జిల్లా మద్దూరు నగరంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ, హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు సమాన హక్కులు, సముచిత స్థానం కల్పించేందుకు డా. అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. మహిళల జీవితాల్లో చెరగని ముద్ర వేసిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. మహిళల హక్కులు, గౌరవం కోసం ఆయన చూపిన మార్గం నేటికీ స్ఫూర్తిదాయకమని ఆమె తెలిపారు.

# తాను చదువుకున్న స్కూల్ కు తన వంతు సహాయం



**గుత్తి డిసెంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గుత్తి కోట ముఖద్వారం దగ్గర ఉన్న 9వ వార్డు ప్రైమరీ స్కూల్ లో షెడ్ నిర్మాణానికి 20 వేల రూపాయలు విరాళంగా ఇచ్చిన గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి. తాను చదువుకున్న స్కూల్ కు తన వంతు సహాయ సహకారాన్ని అందించినట్లు తెలిపారు. స్కూల్ లో విద్యార్థులకు భోజనం చేసేందుకు షెడ్ నిర్మాణం కావాలని హెడ్ మాస్టర్ శేషాద్రి నిన్న జరిగిన తల్లిదండ్రుల, విద్యార్థుల ఆత్మీయ సమావేశం లో అడగడం జరిగిందని, అక్కడ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మాట ఇచ్చి ఈ రోజు హెడ్ మాస్టర్ కు షెడ్ నిర్మాణానికి అక్షరాల ఇరవై వేల రూపాయలు అదజేయడం జరిగిందని తెలిపారు. ఇదివరలో 2007 నుండి ఈస్కూల్ విద్యార్థులకు భాస్కర్ సొసైటీ ద్వారా, గుత్తి కోట సంరక్షణ సమితి ద్వారా యేన్నో కార్యక్రమాలు తాను చదివిన 9 వార్డ్ స్కూల్ నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ మా పూర్వికుల నుండి గుత్తి లో యేన్నో కార్యక్రమాలకు విరాళాలు ఇవ్వడం జరిగిందని, ఇది వరలో మా తాత కీర్తిశేషులు చౌదరి బసవరాజు గుత్తి బాలికల జూనియర్ కాలేజీకి, కూడా తన వంతు విరాళం ఇచ్చారాని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ సోదరులు చౌదరి శివకుమార్ , గుత్తి కోటవాస్తవ్యులు, సంరక్షణ సమితి గౌరవ సలహాదారులు బాబా సాహెబ్, గుత్తి కోట పుస్తక రచయిత భాస్కర బ్రహ్మయ్య మనముడు మృత్యు%శీ%జయ రావు, సమితి సహాయ కార్యదర్శి వీరేష్, సోషల్ మీడియా కన్వినర్ శివ, స్కూల్ ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
ఆదివారం 7 డిసెంబర్ 2025

# అంబేద్కర్ వర్ధంతిఅభిలాషల సాధనకే ప్రతి అడుగు: ఎమ్మెల్యే సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు డిసెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడులో రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. చందర్లపాడు మండలం చందర్లపాడు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ "అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా సామాజిక న్యాయానికి దిశానిర్దేశం చేసిన మహానేత. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోతుంది. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ఆయన అందించిన అమూల్య మైన వరం" అని పేర్కొన్నారు. సమానత్వం%-%సోదరభావం అంబేద్కర్ ఆశయాల మూలం అని, ఆ విలువలను ప్రతి పౌరుడు ఆచరించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# "బిజెపి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి
## : జాతీయ గౌరవానికి రాజ్యాంగం చేసిన కృషి గుర్తు"



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానిక బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ మరియు పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.ఈ సందరరేగా, పోరుగండి నరసింహారావు మాట్లాడుతూ, "భారతదేశం ప్రపంచంలో గర్వంగా నిలబడటానికి కారణం భారత రాజ్యాంగం. అంబేద్కర్ మార్గదర్శకత్వంలో బిజెపి పేదప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది," అని అన్నారు. ఆయన అన్నారు, "స్వావలంబన, సుపరిపాలన లక్ష్యంగా, బిజెపి నేత ృత్వంలో ప్రభుత్వం దేశాన్ని ముందుకు తీసుకుపోతుంది." ఈ కార్యక్రమంలో, జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ అంబేద్కర్ జాతీయ చైతన్యాన్ని కొనియాడుతూ, "అంబేద్కర్ భారతదేశంలో జన్మించి, అనేక కష్టాలను ఎదుర్కొని ప్రజలకు మార్గదర్శకత్వం చూపించారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశభక్తితో ముందుకు సాగాలని కోరుకుంటున్నాము," అన్నారు. ఈ కార్యక్రమానికి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కట్యూరు సుందర్రావు, నందిగామ పట్టణ అధ్యక్షులు కామేశ్వరరావు, చందర్లపాడు మండల అధ్యక్షులు గుత్తా బాలక ృష?, సీనియర్ నాయకులు గోనెల సత్యనారాయణ, షేక్ సైదా పర్స, వెంకటేశ్వరావు, సుభాని కిసాన్, మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కొత్త సాంబశివ రావు, చైతన్య మహిళా మోర్చా నాయకురాలు మేకల రోజా తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అంబేద్కర్ ఆశయాలను మరోసారి పునఃస్మరించుకుని, రాజ్యాంగం విలువలను పెంచి, ప్రజల సంక్షేమానికి అత్యంత ముఖ్యమైన మార్గదర్శకంగా నిలిచేలా ఉంటుంది.

# రైతుల నీటి సమస్యపై ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య చర్యలు







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ క ృషా? జిల్లాలో సాగునీటి కొరత తీవ్రతను తగ్గించేందుకు రైతులు అనేక సమస్యలను ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ద ృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా పంచాయతీ నుంచి రైతులు పేర్కొన్నట్లు, 2014-19మధ్యలో గుంటూరు జిల్లాలో చేపట్టిన జల రవాణా ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదిలోని ప్రవాహం గుంటూరు వైపు మళ్లిపోయింది. ఈ పరిణామం వల్ల కృష్ణా డెల్టా స్కీమ్లకు సరిపడా నీరు అందడం లేదు.రైతులు, అధికారులతో కలిసి, పశ్చిమ కృష్ణా సాగులో నీటి సమస్యను పరిష్కరించేందుకు పులిచింతల నుండి రోజుకు 3000 క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని, అలాగే ఎన్టిఆర్ జిల్లాలో కృష్ణా నదిలో సప్లయ్ చానల్ నిర్మించాల్సిన అవసరం మీద ద ృష్టి పెట్టారు.
తంగిరాల సౌమ్య, రైతుల సమస్యలను ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లి, త్వరలో పరిష్కారం కోసం క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, 2014-19 కాలంలో నిలిచిపోయిన గుడిమెట్ల-3, కాసారబాద-3, బొబ్బిల్లపాడు చెరువులకు ఎత్తిపోతాల పథకాలను తిరిగి ఆమోదం పొందేందుకు %APSIDC MD% ను ఉత్తరం రాయాలని సూచించారు. ఈ సమావేశంలో నిత్యజీవిత సమస్యలపై చర్చించి, స్థానిక రైతులు, అధికారులు, నీటి సంఘాల చైర్మన్లు, %APSIDC% అధికారులు మరియు స్థానిక నాయకులు కలిసి పరిష్కార మార్గాలను విశ్లేషించారు.

# అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో ఘన నివాళులు
## ఆయన ఆశయ సాధనలో కట్టుబడి పనిచేస్తామని బొండా ఉమ ప్రతిజ్ఞ









**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ డిసెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ, సెంట్రల్ నియోజక వర్గంలోని పీడబ్ల్యూడి గ్రౌండ్స్ వద్ద 206 అడుగుల అంబేద్కర్ విగ్రహం సమక్షంలో, అలాగే 27వ డివిజన్ సాంబమూర్తి రోడ్‌లోని బావాజీపేట ఐదో లైన్ సమీపం, 63వ డివిజన్ రాజీవ్ నగర్ సెంటర్, సింగ్‌నగర్ అమెరికన్ హాస్పిటల్ పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద శనివారం ఉదయం డా.బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగానివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ "ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. భారతదేశం శనివారం స్వేచ్ఛగా, ఆత్మగౌరవంతో జీవించే సమాజంగా నిలబడటానికి ఆయన రచించిన రాజ్యాంగమే ప్రధాన కారణం" అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలే ప్రభుత్వ పనితీరుకు మార్గదర్శకమని, పేదలు%-% బడుగు%-% బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యమని ఆయన తెలిపారు. అంబేద్కర్ సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనక చక్రవర్తి, జైభీమ్ అభిమానులు, యువతరం, మైనార్టీ మరియు తెలుగు యువత నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. "జోహార్ బీఆర్ అంబేద్కర్" నినాదాలతో ప్రాంతం మార్మోగింది.

# జగ్గయ్యపేటలో అంబేద్కర్‌కి ఘన నివాళులు
## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మాజీ చైర్మన్ సుబ్బారావు నివాళి



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేటలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సత్యనారాయణపురం సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులు, పేదలు, బడుగు %-%బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ ఆలోచనలు నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలతో దేశ నిర్మాణానికి బాటలు వేసిన బౌద్ధిక నాయకుడు అంబేద్కర్ ఆశయాలు ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, కర్ల జోజి, కాటగాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మారేపల్లి శౌరి, జామ ఆనందరావు, తాటి రామారావు, మల్లెల కొండయ్య, దేవరకొండ ఆనంద్, అన్నెపాక దుర్గ, కొత్తపల్లి ఏడుకొండలు, అన్నెపాక నాగయ్య, వల్లపుదాసు తిరుపతిరావు, కానూరి కిషోర్, కర్రీ చిన్న, కూకుట్ల రామలింగేశ్వరరావు, బొల్లేపల్లి భోజరాజు, బద్య నాయక్, కోటగిరి సుధాకర్, కోట ప్రభోజీ, వంగూరి కోటేశ్వరరావు, కారుపాటి ఏసుబాబు, కామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోళ్ళ నాగరాజు, రాయపాటి విజయకుమార్, కనపర్తి బాలకృష్ణ, కోట పాపారావు,



సాదినేని స్వామి, ఎలగల కొండ, పల్లెబోయిన నాగరాజు, రెడ్డిబోయిన నాగరాజు, షేక్ మజీద్, మల్లెల సురేష్, షేక్ అక్బర్, గాలం శ్రీను, ఎంద్రాతి వెంకటేశ్వర్లు, కేలి నాగేశ్వరరావు, పునుగుపాటి పుల్లారావు, ప్రకాష్, గంజన బోయిన శ్రీను, దేవుళ్ళపల్లి రామస్వామి, పితాని శ్రీనాథ్, షేక్ ఇంతియాజ్, సయ్యద్ ఉమ్మర్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో అంబేద్కర్ 69వ వర్ధంతి - జనసేన పార్టీ ఘన నివాళి

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట, ఎన్టీఆర్ జిల్లా: జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశముల మేరకు,భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రైతు బజారు సెంటర్ నందు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు, మున్సిపల్ ప్రతినిధులు, మరియు స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జనసేననాయకులు, డా.బి.ఆర్.అంబేద్కర్ కృషిని స్మరించుకుంటూ, ఆయన రచించిన రాజ్యాంగం వలన దేశంలోని ప్రతి వ్యక్తి ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారని తెలిపారు. వారు కులాలు, మతాలు అన్నీ సమానంగా ఉన్నాయనే సందేశాన్ని ప్రసారం చేసిన మహనీయునిగా అంబేద్కర్ ను కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ %ఁ% డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ,



మున్సిపల్ కౌన్సిలర్ కొలగాని రాము, జనసేన నాయకులు, ఇతర నాయకులు మరియు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చేసిన పోరాటాలు, సమాజంలో ప్రతిభావంతుల కోసం ఆయన ప్రోత్సాహం అందించిన గొప్పతనాన్ని ప్రజలు గుర్తు చేసుకున్నారు.
ప్రధాన పాల్గొనేవారు:
తుమ్మల ప్రభాకరరావు (జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్) తునికిపాటి శివ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ %ఁ% డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్) కొలగాని రాము (మున్సిపల్ కౌన్సిలర్)ఈమని కిషోర్ కుమార్, ఆవాల భవాని ప్రసాద్, చిలుకూరి శ్రీనివాసరావు, కటారి హరిబాబు, తదితరులు.నివాళి కార్యక్రమంలో పాల్గొన్న మరికొందరు: గొల్లపూడి ముక్తేశ్వరరావు, జాగు జనార్ధన్, మహమ్మద్ జాన్ బాషా, న్యాయవాదులు గుంటక లక్ష్మీనారాయణ, పూల నాగరాజు, పాల హరికృష్ణ, గొర్రెపాటి సుదర్శన్,తదితరులు. ముగింపు: ఈ కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ నాయకులు, అంబేద్కర్ గొప్పతనాన్ని మరింత బలపరిచారు.

# ఏపీ లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా స్థాపనకు
## పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రతిపాదనలు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ డిసెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ లో కళా, సాంస్కృతిక వైభవాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు మరింత వేగంగా సాగుతున్నాయి. పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, శనివారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, సంగీత, నాటక, నృత్య శిక్షణ సంస్థలు ఏర్పాటుచేయాలని సూచించారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ కోల్పోయిన శిక్షణా సంస్థలను తిరిగి పునఃప్రతిష్ఠించాల్సిన అవసర ముందని మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. ఆయన వెల్లడించిన దిశానిర్దేశం ప్రకారం, కళారూపాలను నేటి తరానికి చేరవేయడం, సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడం, అలాగే భారతీయ సంగీతం మరియు నాటకాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం ముఖ్య లక్ష్యాలుగా పెట్టుకున్నారు.





అనుబంధంగా, "సంగీతం, నాట్యం, నటన, జానపద కళల మధ్య సుస్థిర అనుబంధాన్ని కాపాడుకోవాలి" అని పేర్కొనగా, సంగీతపట్ల యువతలో ఆసక్తి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, "భారతీయ సంగీతం, కర్ణాటక సంగీతం" వంటి కళారూపాలను ప్రోత్సహించే సంకల్పం కూడా వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా, "కృష్ణవేణి సంగీత నీరాజనం" వేడుకను విజయవంతంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా, కళాకారుల ప్రోత్సాహం, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించ డం, అలాగే సంగీత, నాటక అకాడమీలను ప్రబలంగా స్థాపించడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మరియు పర్యాటక శాఖ అధికారులు కూడా తమ

# పేద కుటుంబానికి ఆపన్న హస్తం

## నిత్యవసర సరుకులు నగదు ప్రధానం - కల్లూరి ఆనందరావు ఔదార్యం





**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** గిరిజన గురుకుల విద్యాలయాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ కల్లూరి ఆనందరావు కుమార్తె చైతన్య జన్మదినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ద్వారాఓ నిరుపేద ముస్లిం కుటుంబానికి నిత్యవసర వస్తువులు, నగదు పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని అరుణోదయ కాలనీకి చెందిన పర్వీన్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు.

ఆమె కుటుంబానికి 7వేలు విలువైన నిత్యవసర సరుకులు, 3 వేలు రూపాయలు నగదు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యుడు గల్లా హర్ష, సీనియర్ సభ్యుడు కే.శాంతరాజ్ ఆయన సతీమణి తెరిసా రాజ్, దంత వైద్యుడు బిజెపి రాష్ట్ర నాయకుడు జి.మహమ్మద్ రఫీ, పాస్టర్ జోసెఫ్, బలిజ సంఘం నాయకులు చంద్రశేఖర్ , స్కౌట్స్ అండ్ గైడ్స్ నాగ చంద్ర, ఆర్ఎంపీ డాక్టర్ సయ్యద్ హుస్సేన్. తదితరులు పాల్గొన్నారు. అలాగే అనంతపురం గ్రామీణ మండలంలోని ముత్యాలమ్మ కాలనీ, మహాదేవ నగర్ ప్రాథమిక పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులందరికీ పలకలు, బలపాలు, పెన్నులు విరాళంగా అందించారు. ఆయా పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. పేద, కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలకు సాయం అందించడానికి రోటరీ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని శాంతరాజ్ పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధికి గతంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వెల్లడించారు.

# లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

## ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 06,( రిపబ్లిక్ న్యూస్):** కార్మిక చట్టాలలోని నాలుగు లేబర్ కోడ్ లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనిఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శనివారం కూడేరు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కార్మికుల చేస్తున్నటువంటి శ్రమకు తగ్గట్టుగా గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం మాట్లాడుతూ కార్మికుల చట్టాలను మార్చేసి విభజించినటువంటి అంశాన్ని వెంటనే తొలగించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, బి ఓ సి సెన్స్ చట్టంతో పాటు 29 కార్మిక



చట్టాలను కొనసాగించాలని పేర్కొన్నారు. అందులో భాగంగా సంక్షేమ పథకాలు నిలుపువేస్తూ గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1214 ని రద్దుచేసి పెండింగ్ క్లైమ్ లోని అన్నిటిని విడుదల చేయాలని తెలియజేశారు. బి ఓ సి బోర్డుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇస్తారని ప్రకటించిన విరాళం కోటి రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వాడుకున్న బోర్డు నిధులను తిరిగి బోర్డుకు చెల్లించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రెన్యువల్, 70 సంవత్సరాక వరకు సభ్యత్వాలు నమోదు చేయపట్టాలన్నారు. ప్రభుత్వాలు వీటన్నింటినీవెంటనే అమలు చేసి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నాయకులు గోడపత్రికలను విడుదల చేశారు.తరువాత ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కూడేరు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఐఎఫ్టియు కార్మిక సంఘాల సమైక్య జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎర్రి స్వామి, కామ్రేడ్ రాయుడు, కామ్రేడ్ రామకృష్ణ, కామ్రేడ్ శ్రీనివాసులు, కామ్రేడ్ సంజప్ప, కామ్రేడ్ నరసింహులు, కామ్రేడ్ ఆంజనేయులు, కామ్రేడ్ పార్థసారథి, కామ్రేడ్ చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాల కోసం ఇంటి ఓనర్ ను హత్య చేసిన భార్యా,భర్తలు అరెస్ట్

**గుత్తి డిసెంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి పట్టణ పరిధిలో జరిగిన అనుమానుష కేసులు పోలీసులు అధికారులు ఉత్తేదించారు ఇంటి ఓనరైన మహిళను హత్య చేసి ఆమె బంగారు ఆ భరణాలను దోచుకున్న భార్య భర్తలను గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు.గుత్తి ఆర్ఎస్ కు చెందిన దుద్దిగుంట విజయ లక్ష్మి( రెడ్డమ్మ) భర్త రామాంజ నేయులు రెడ్డి( లేట్) అనే మహిళ ఇంట్లో అద్దెకుంటూడబ్బు అవసరం కారణంగా గత 26 తేదీ ఉదయం 10:30 నుండి 10:45 మధ్యలో ఆమెను కంప చెట్లల్లో గొంతు పిసికి హత్య చేశారు ఆమె వద్ద ఉన్న బంగారు చైను,కమ్మలు సెల్ఫోన్ తీసు కొని అదే రోజు మధ్యాహ్నం ఒకటి ముప్పై సమయంలో మృతదేహాన్ని వారి ఆటోలో తీసుకుని వైటి చెరువు వద్ద చెరువులో పడేశారు. అనంతరం ఆమె బంగారు చైనును కోసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ గుత్తిలో తాకట్టు పెట్టి వచ్చిన సొమ్మును తమ అవసరాలకు వాడుకున్నారు అదేవిధంగా గతంలో



కూడా వారు పని చేసిన ఇంట్లో నుండి బంగారు చైను దొంగతనం చేసి తాకట్టు పెట్టినట్టుగా విచారణలో ఒప్పు కున్నారు.అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు గుంతకల్లు డిఎస్పి,ఏ.శ్రీనివాస్ నాయకత్వంలో గుత్తి సీఐ, ఎం.రామారావు,ఎస్సై,కే. సురేష్,ఏ.నాగప్ప ఇతర సిబ్బంది ఆరో తారీకు సాయం త్రం 4:30 గంటలకు గుత్తి పట్ట ణంలో నిందితులను అరెస్టు చేశారు నిందితులు మందల రాము వయస్సు 48 సంవత్స రాలు తండ్రి పేరు(లేట్) మణి రాజు.వందల అలీసమ్మ వయ సు 39 సంవత్సరాలు భర్త బం ధల రాము,నిందితుల వివరా లు డోర్ నెంబర్ 9/1066 ఏ టి ఆర్ కాలనీ గుత్తి ఆర్ఎస్ గుత్తి టౌన్ పత్తికొండ రోడ్డు పక్కన గు డ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా గుత్తిలో నివ సిస్తున్నారు.వీరి యొద్ద నుండి పోలీసులు పోక కంపెనీ టచ్ ఫోన్, సాధారణ బంగారు క మ్మల జత,మృతురాలిది,సా మ్సంగ్ కీప్యాడ్ సెల్ ఫోన్ మృ తురాలిది,రగ్గు ముద్దాయిది, బజాజ్ మాక్సిమా ఆటో,ఏపీ 39టి 0684 స్వాధీనం చేసు కున్నట్టు వెల్లడించారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి కృషితో నిధులు మంజూరు

**ఆలయ అభివృద్ధికి 3.60 కోట్ల నిధులు విడుదలపై ఆలయ కమిటీ హర్షం**

**త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు చేపడుతామన్న చైర్మన్ నరేంద్ర చౌదరి**

**ఆలయానికి లక్ష్మీరెడ్డి, శ్రీనివాస్ చౌదరి రూ.6 లక్షల విరాళం ప్రకటన**

**మరికొంత మంది దాతలు ముందుకు రావాలని పిలుపు**



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషితోనే మొదటి రోడ్డు శివాలయ పునర్నిర్మాణానికి నిధులు వచ్చాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామ స్వామి ఆలయ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరితో పాటు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు శనివారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఆలయానికి 3.60 కోట్ల రూపాయలు కేటాయిస్తూ దేవాదాయ శాఖ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఇక్కడ ఆలయ పూర్ణ నిర్మాణం చేయాలని చాలా రోజుల నుంచి ప్రతిపాదన ఉందన్నారు. భక్తులు కూడా ఇక్కడ ఆలయం నిర్మాణం జరగాలని చాలా రోజులుగా కోరుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూతన ఆలయ కమిటీ సభ్యుల దృష్టికి ఈ పునర్నిర్మాణ ప్రతిపాదన తీసుకెళ్లారు. ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి దృష్టికి తీసుకెళ్లారు. భక్తులు ప్రజల కోరికలు ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో సాకారం అవుతోందన్నారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇతర ఉన్నత స్థాయి అధికారుల వద్దకు తిరిగి, ఎంతో కృషి చేసి నిధులు వచ్చేలా చేశారన్నారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడతామని అయితే ఇందుకు కొందరు దాతల సహకారం కూడా అవసరం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ కార్పొరేటర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి..తన వ్యాపార భాగస్వామి శ్రీనివాస్ చౌదరితో కలసి రూ. 6 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. ఆడిటర్ ఆదిశేషయ్య రూ.1 లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొదటి రోడ్డు శివాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆలయం పునర్నిర్మాణం జరుగుతుండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతోపాటు మరో రూ. 90 లక్షల రూపాయల వరకు కావలసి ఉంటుందని... ఇందుకు తన వంతుగా రూ.6 లక్షల రూపాయలు అందజేసినట్లు లక్ష్మిరెడ్డి తెలిపారు. మరి కొంతమంది భక్తులు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తర్వాత ఆలయం అద్భుతంగా నిర్మాణం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ శాస్త్రి, ఆలయ కమిటీ సభ్యులు దొండ్లగు రాజు, వెంకట రత్నమ్మ, దేవరకొండ రత్నమ్మ, విష్ణువర్ధన్, వనితా భాయ్, రాధా, నాగ ఆదిశేషయ్య, అనిత, శ్రీదేవి, చరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు.





**గుత్తి డిసెంబర్ 06( రిపబ్లిక్ న్యూస్ )** గుత్తి మండలంలోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా బహుజన పార్టీ ఆధ్వ ర్యంలో ఘన నివాళులు భార త రాజ్యాంగం రూపశిల్పి స మానత్వం సామాజిక న్యా యం కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన మహా నాయ కుడు భారత రత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నేడు గుత్తి మండ లంలోని బహుజన పార్టీ నా యకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు ఈ కా ర్యక్రమంలో అనంతరం బిఎ స్పి పార్టీ నాయకులు మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించా రు అనంతరం నాయకులు అం బేద్కర్ బోధనలు రాజ్యాంగ విలువలు దళితుల బహుజను లు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటా న్ని స్మరించారు అలాగే యువ త విద్యార్థులు మహిళలు స్థా నిక ప్రజలు డాక్టర్.అంబేద్కర్ ఆలోచనలను యువత ఆచ రణలో పెట్టాలని రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతం పౌరుడి పై ఉందని సందర్భంగా నాయ కులు తెలియజేశారు ఈ కార్య క్రమంలో,బహుజన సమాజ్ పార్టీ రాయలసీమ ఇన్చా ర్జ్,గ ద్దల నాగభూషణం,బహుజన సమాజ్ పార్టీ గుంతకల్ నియో జకవర్గం అధ్యక్షులు విజయ్, నియోజకవర్గ ఇన్చార్జ్,బి వెంక ట కొండయ్య,గుత్తి మండల అ ధ్యక్షుడు సుధాకర్,సీనియర్ నాయకులు బి.ఎస్.పి పార్టీ ఎం రామాంజనేయులు,గుత్తి టౌన్ సెక్రటరీ అనురాధ,గుత్తి జాయింట్ సెక్రటరీ రంగమ్మ,గు త్తి ట్రెజరర్ కృష్ణ రంగయ్య, రం గప్ప,జి.నాగప్ప,కే,ఎం,రంగనా యకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘన నివాళులు



**గుత్తి డిసెంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది మరి డాక్టర్ బాబాసాహెబ్ గారు 1956 డిసెంబర్ 6న ఆయన మరణించడం జరిగింది మరి అప్పటినుండి ఇప్పటివరకు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి మరి భారతదేశంలో ఎన్నో కులాలు మతాలు ప్రశాంతంగా జీవించడం జరుగుతుందంటే బాబా సాహెబ్ రాజ్యాంగం యొక్క స్ఫూర్తి మరి భారత దేశమంతా కూడా పెద్ద ఎత్తున ఘనంగా నివాళులర్పించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ ఏఐటీయూసీ ఆటో వర్క్స్ యూనియన్ నాయకులు ఆర్.బి రామాంజి రజాక్ సూరి మమ్మద్ నగదానిని రామంజి సీనియర్ నాయకులు షఫీ మహిళా సంఘం నాయకురాలు నూర్జహాన్ బెస్తగిరి శివకుమార్ ఇబ్రహీం తదిరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



**అనంతపురం జెడ్పీ, డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లోబులు ఆధ్వర్యంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాణ కర్త బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం వారి జీవితాన్ని త్యాగం చేశారని ఎన్నో ఉద్యమాలను బలహీన వర్గాల కోసం చేశారని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే ఈరోజు దేశంలో బలహీనవర్గాలు ఉన్నత స్థానంలో ఉన్నారని కొనియాడారు. అంబేద్కర్ భారతదేశంలోనే గొప్ప నాయకుల్లో ఒకరని వారి యొక్క జీవితాన్ని నేటి సమాజానికి తెలిసే విధంగా పాఠశాలల్లో, కళాశాలలో అంబేద్కర్ గురించి తెలియజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు సాకే శివశంకర్, శాంత కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్,నాగరాజు, మారుతి ప్రసాద్, సూర్య ప్రకాష్,జయలక్ష్మి, చక్రధర్ యాదవ్, చైతన్య, నాగేంద్ర, దామోదర్ , ఆనంద్, రవికుమార్, తేజేశ్వర్ రెడ్డి, కాటమయ్య, సోమయ్య, అయ్యన్న ,రాజశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**అనంతపురం జడ్పీ, డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక రెండవ రోడ్డులోని వై.యస్.ఆర్.సి.పి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులు అర్పించారు, అనంతరం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లడుతూ భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి రోజున వారిని స్మరించుకోవడం భారత పౌరులుగా మన బాధ్యత అని, వారి అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు మంగమ్మ, నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పోరేటర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎమ్ఏవై జి+3 ఇళ్ళు బాధితులకు ఎప్పుడు ఇస్తారు




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, డిసెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)** ప్రధాన మంత్రి అవాస యోజన కింద పేదలకు ఇళ్ళు ఇచ్చే కార్యక్రమం 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం ఆనాడు పథకం మొదలు అయిన తరువాత చాలా చోట్ల చాలా మంది ఇళ్లకు అప్లికేషన్ పెట్టుకున్నారు. చాలా మందికి ఇళ్ళు చేతివరకు వచ్చాయి అంటే కట్టడం అయిపోయింది. కానీ నందిగమలో మాత్రం చాలా వరకు పూర్తి కాలేదు హనుమంతుపాలెం రోడ్డులో అరకొరగా కట్టిన చోట ఇప్పుడు ఏమి జరుగుతుందో అక్కడ ఎలా ఉందో మరి ఆఅధికారులకే తెలియాలి. అక్కడ పట్టించు కునేవారు లేరు ఇళ్ళకు పెట్టుకుని ఇంకా ఇళ్ళు చేతికి రాక మధ్యలో ప్రభుత్వం మారి వాళ్ళు వచ్చి పట్టించుకున్నట్టు నటించి బ్యాంక్ లో హడావుడి చేసి ఇళ్ళ స్థలాలు కేటాయించిన వారిని హడావుడిగా పిలిచి ఇళ్ళు వెంటనే ఇచ్చే వారిలాగా బ్యాంక్ లో సంతకాలు చేయించుకుని బ్యాంక్ లో టిడ్కో హౌసింగ్ వారి అకౌంట్ లో డబ్బులు వేశారు. ఆ తర్వాత ఇల్లులు కట్టలేదు ఆ తర్వాత బ్యాంక్ వారు ఇళ్ళు మంజూరు అయిన వారిని టార్గెట్ చేస్తూ ఫోన్,మెస్సేజ్, ఇమెయిల్స్ ఇలా డబ్బులు కట్టాలని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు. కానీ వైస్సార్ పార్టీ ముఖ్యమంత్రి కిక్కురుమనలేదు ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదు. తర్వాత ప్రభుత్వం మారింది. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చింది. ప్రజలారా మీకు మేము అండగా ఉంటాము మీకు జి౦3 ఇళ్ళు ఇస్తాము మీరు కట్టిన డబ్బులు వడ్డీతో సహా మాఫీ చేస్తామని చెప్పారు. ఐతే కొంతమాత్రమే చేశారు ఇంకా చేయాల్సింది ఉన్నది. శాంక్షన్ అయిన వారు బ్యాంక్ వారి వద్ద వడ్డీ పెరిగి సిబిల్ స్కోర్ పడిపోయి అద్దె ఇళ్లల్లో అద్దెలు కట్టలేక చాలా ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ఇవ్వన్నీ దృష్టిలో ఉంచుకుని ఇళ్ళ నిర్మాణ సంస్థ శాఖ అధికారులు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి అధినేతలు, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లు మా సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రజలు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిరాశచేయకండి అని ఇక్కడ ప్రజలు నమ్మకంతో బలంగా కోరుతున్నారు.

## పోతిరెడ్డిపాడు బనకచర్ల కాంప్లెక్స్ అసలు లక్ష్యం దిశగా చర్యలు తీసుకోవాలి.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 6,(రిపబ్లిక్ న్యూస్):**రాయలసీమ సాగునీటి అవసరాల కోసం కీలకంగా నిర్మించిన పోతిరెడ్డిపాడు – బనకచర్ల కాంప్లెక్స్ అసలు లక్ష్యానికి విరుద్ధంగా నడుస్తున్న నేపథ్యంలో.. దీన్ని సక్రమ దిశగా నడిపించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారికి విజ్ఞప్తి చేశారు.శనివారం నాడు సమితి కార్యవర్గ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ గారిని కలిసి, బనకచర్ల కాంప్లెక్స్ నుండి కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన సంక్షిప్త నోటును అందజేశారు.ఈ సందర్భంగా బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ నుండి రాయలసీమకు నీరు అందించాల్సిన వ్యవస్థ పూర్తిగా దారితప్పిన విషయాన్ని సవివరంగా ఆయన కలెక్టర్ గారికి వివరించారు.కృష్ణా జలాలను రాయలసీమ పంటపొలాలకు అందించాల్సిన ప్రాజెక్టుల నిర్మాణ, నిర్వహణలను అలక్ష్యం చేయడం వల్ల, బనకచర్ల కాంప్లెక్స్ కుందూనదిలోకి జలాలను మళ్లించే వ్యవస్థలుగా మారిపోయిన విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 44,000 క్యూసెక్కులను తీసుకొని 30 రోజుల్లో 120 టిఎంసీల నీటిని రాయలసీమ ప్రాజెక్టులైన ఎస్ఆర్బిసి, తెలుగుగంగ, గాలేరునగరి, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడానికి అవసరమైన ప్రధాన కాలువలలో ఉన్న అడ్డంకుల తొలగింపు, పంటకాలువల నిర్మాణాలను ప్రాధాన్యతతో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు.రాయలసీమ ప్రాజెక్టులకు సక్రమంగా నీరు అందించడానికి అవసరమైన చర్యలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపిస్తానని జిల్లా కలెక్టర్ గారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు, సభ్యులు భాస్కర్ రెడ్డి అడ్వకేట్ అసదుల్లా మియా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేంపెంట గ్రామ బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ



**పాములపాడు డిసెంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి రొక్కం సుకుమార్ కి సంబంధించి మంజూరైన 40,000/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ ల చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ) ఆల్ఫ్రేడ్, బూత్ కన్వీనర్ బోలో పల్లె.వినయ్ కుమార్, గాండ్ల.సుబ్బారావు, భాస్కర్, చిన్న హుస్సేనయ్య, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, గ్రామ రుద్రవరం గ్రామ సర్పంచ్ వి.రామస్వామి, టిడిపి మండల నాయకులు చెల్లె. హరినాథ రెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వరరావు, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమిద్దాం

**రాయలసీమ శకుంతల.**



**కర్నూలు ప్రతినిధి, డిసెంబర్ 6, ( రిపబ్లిక్ న్యూస్)** శనివారం,అంబేద్కర్ ఆశయాలను కొనసాస్తూరాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమిద్దాం అని రాయలసీమ మహిళా సంఘ్ అధ్యక్షురాలు, బిసి సంక్షేమ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి, %sc, st% మానింటిగ్ కమిటీ మెంబర్ రాయలసీమ శకుంతల పిలుపునిచ్చారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక అశోక్ నగర్ లో రాయలసీమ మహిళ సంఘ్ అద్వర్యంలో నడపబడుచున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహం లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా రాయలసీమ శకుంతల మాట్లాడుతూ అంబేద్కర్ గారు భావితరాలకు దిశా,నిర్దేశ ఉద్దేశించి మహనీయుడు,రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ప్రతిజ్ఞ తీసుకుని ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంబేద్కర్ ముఖ చిత్రాన్ని భారతీయ కరెన్సీ నోట్ల పై ముద్రించాలని ప్రతిపాదన తీసుకు రావాలని కోరుతున్నామని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను భారత దేశం కు తెచ్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను విస్మరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి నిరాశ్రయ మహిళలు గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ఆరాధన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే




**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 6, ( రిపబ్లిక్ న్యూస్)** శనివారం రోజు నంద్యాల జిల్లాలోని అవుకు మండలం సీతారామపురం గ్రామంలో శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు ఆరాధన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ మరియు యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 69వ వర్ధంతి సందర్బంగా ఘనమైన నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు







**పాములపాడు డిసెంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సామాజిక వేత్త డాక్టర్ డి.నాగన్న, భామ్సెఫ్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, ఎస్ఐ- కే.సురేష్ బాబు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, బీసీ సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల. సంజీవరాయుడు, డీవీఎంసీ మెంబర్ లింగాల.నాగరాజు, మండల కో ఆప్టేడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలీ, సిపిఎం పార్టీ నాయకుడు డి.స్వామన్న, తదితర ప్రజా సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భముగా ప్రజాసంఘాల నాయకులు సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ డి.నాగన్న, భామ్సెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు, సిపిఎం పార్టీ నాయకులు డి.స్వామన్న, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు ఎన్.అబ్రహం, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు, సమాజ సేవకుడు కే.నాగరాజు, మండల కో ఆప్టేడ్ మెంబర్.ముర్తుజాఅలి, బిసి ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు. శంకర్ గౌడ్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న లు మాట్లాడుతూ ఈరోజు డిసెంబరు 6వ తేదీకి చాలా ప్రాముఖ్యత వుందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అమరుడయిన రోజు 6 డిసెంబర్, 1956 కనుక ఆయన దళిత, గిరిజన, శ్రమ జీవుల, స్త్రీల బానిస విముక్తి, హక్కులు కల్పించిన మహనీయుడు, మైనారిటీ,సమస్త పీడిత ప్రజల హక్కులకై రాజ్యాంగ బద్ధంగా ఆయన పోరాడడమే గాక ఆ హక్కులను రాజ్యాంగంలో పొందుపరచిన మహనీయుడు అంబేద్కర్.పూలే ప్రారంభించిన సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసి కొనసాగించడంతో పాటు, తాను రూపొందించిన,కుల నిర్మూలనా సిద్ధాంతాన్ని సామాజిక న్యాయ సిద్ధాంతంతో జోడించి కృషి చేసిన సిద్ధాంత వేత్త అంబేద్కర్. మన దేశ ప్రజల బాధలకు కారణం అయిన మనుస్మృతిని దహనం చేసినవాడు అంబేద్కర్ అని అన్నారు. డిసెంబర్- 6వ తారీఖుననే 1992లో మనువాద, మతోన్మాద శక్తులు బాబ్రీ మసీదుని కూల్చారన్నారు. అంబేద్కర్ ప్రారంభించిన మనువాద వ్యతిరేక పోరాటం ఆపవలసింది కాదని మరింత శక్తివంతంగా కొనసాగించ వలసి వుందని, డిసెంబరు ఆరవ తేదీ మనకు చాలా బలంగా గుర్తు చేస్తుందన్నారు. కావున రానున్న రోజుల్లో ఆయన ఆశయం ఒక్కటే బహుజనులు రాజ్యాధికారం దిశగా నా ప్రజలు ఎదుగుతారో అప్పుడు నాకు సంతోషం అని ఆనాడే అన్న మహనీయుడు బాబాసాహెబ్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగంను బాగా చదివి, అందులోని హక్కులు, ఆర్థికల్స్, సెక్షన్లు పరిపాలన వ్యవస్థను గూర్చి, ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ యూత్ %ఆ% సోషల్ వర్కర్ కలబండి.నాగరాజు, బానకచర్ల గ్రామ ఉపసర్పంచ్ నరసింహులు గౌడ్, బౌద్ధ బోధి శేషగిరి, వైయస్ఆర్సిపి నాయకుడు శెట్టి.శివ లింగం, సోషల్ మీడియా ప్రతినిధులు డక్క.శ్రీకాంత్, గోవిందు, టీడీపీ నాయకులు, వెంకటస్వామి, కలబండి.నాగన్న, గోవిందు ప్రజా ప్రతినిధి, వడ బీజేపీ జిల్లా నాయకులు చల్లా దామోదర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, గౌడ సంఘం నాయకుడు గాలి గౌడు, మాల మహానాడు నాయకుడు మేకల భాస్కర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘననివాళులర్పించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 6, ( రిపబ్లిక్ న్యూస్)** శనివారం రోజు కల్లూరు అర్బన్ : 33 వ వార్డు పాత కల్లూరు లోని (ఇందిరమ్మ కట్ట) దగ్గర భారత రాజ్యాంగం నిర్మాత, అట్టడుగువర్గాల సమున్నత అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిసందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నరసింహులు ,28వ వార్డు కార్పొరేటర్ నారాయణ రెడ్డి ,32వార్డ్ కార్పొరేటర్ సాన శ్రీనివాసులు , నాయకులు రంగప్ప , తిరుపాల్ , శివా రెడ్డి ,చిన్న ,తిరుమలేశ్ గౌడ్ ,మధు ,పాలకొలను రమేష్ హుస్సేన్ ఆలం ,పెద్దటేకూరు మహేష్ పల్లె మధు మోహన్ రెడ్డి మరియు మార్కాపురం శ్రీను స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఒత్తిడి లేకుండా చదివితే మంచి ఫలితాలు



**మహానంది, డిసెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్)** విద్యార్థిని, విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదివి మంచి ఫలితాలు సాధించాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన రెడ్డి అన్నారు. గాజులపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివితే పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవచ్చని హితవు పలికారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వెనుకబడిన వారికి మంచి విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య పాల్గొన్నారు.

# ఉగాది నాటికి 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**పిఎంఏవై-2.0 అర్హత పరిశీలన పనులు నిర్ణీత సమయంలో పూర్తికి ఆదే**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 6)**
కర్నూలు జిల్లాలో ఉగాది నాటికి ప్రభుత్వం నిర్దేశించిన 14 వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ హౌసింగ్ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని, కానీ ప్రస్తుతం నిర్మాణాల పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతాయుతంగా పని చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని




హెచ్చరించారు. జిల్లాలో పిఎంఏవై%-%2.0 గ్రామీణ సర్వేలో భాగంగా ఇప్పటివరకు 30,980 గృహాల సర్వే పూర్తయిందని తెలిపారు. అర్హత పరిశీలన ప్రక్రియ పనులను తుగ్గలి మండలం మెరుగ్గా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మిగిలిన మండలాలు కూడా నిర్ణీత గడువులో పరిశీలన పూర్తిచేయాలని ఆదేశించారు. ఆప్షన్%-%3 కింద కాంట్రాక్టర్ల ద్వారా నిర్మించిన ఇళ్లలో గుర్తించిన లోపాలను ఈ నెల 20వ తేదీలోపు సరిచేయాలని, గడువు దాటితే ఒప్పంద నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని సంబంధిత కాంట్రాక్టర్లకు తెలియజేయాలని హౌసింగ్



ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఐహెచ్హెచ్‌ఎల్ పనుల్లో కల్లూరు మండలం 67 శాతం పురోగతి సాధించిందని తెలిపారు. లబ్ధిదారులకు దశలవారీగా నిధులు మంజూరు అవుతాయని ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డ్వామా పీడీ వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రివిధ దళాల సేవలు ప్రశంసనీయం

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):**త్రిసాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తన వంతు విరాళాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ రక్షణలో త్రిసాయుధ దళాల త్యాగాలు, సేవలు సమానతరహా లేనివి అని, వారి కృషి దేశ ప్రజలకు ఎల్లప్పుడూ గర్వకారణమని పేర్కొన్నారు. మాజీ సైనికుల సేవలు దేశ భద్రతా వ్యవస్థలో అత్యంత కీలకమని ప్రత్యేకంగా అభినందించారు. త్రిసాయుధ దళాల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. సేవా భావంతో ముందుకు వస్తున్న ప్రజల సహకారం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్.ఆర్. రత్న రూత్, సూపరింటెండెంట్ మహేంద్రమ్మ, సిబ్బంది రఫిక్ అహ్మద్, పుష్పలత, క్యామరిన్‌తో పాటు పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు. ప్రజల విరాళాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# నంద్యాల ఆర్టీవో కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఘన నివాళి..!



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని నంద్యాల ఆర్టీవో జిల్లా కార్యాలయంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఒక నిమిషం మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ చేసిన కృషికి గుర్తింపుగా ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి సైతం ఆయన్ను "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించాయని తెలిపారు. అలాగే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పాటుపడిన కృషిని స్మరిస్తూ, కులాల మతాల మధ్య విభేదాలు లేకుండా మనమంతా ఒకటే ప్రజలంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుని గురించి తలుచుకుంటూ ఆయన రచించిన రాజ్యాంగం వలన ఈరోజు మనమంతా జీవిస్తున్నామన్నారు. భారతదేశంలోని ప్రజలందరూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన అని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఇంద్రధనస్సు పథకాలు దివ్యాంగుల అభివృద్ధికి దోహదం చేస్తాయి: మంత్రి ఫరూక్.

**మంత్రి ఫరూక్ ను క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపిన నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు**

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 6,(పబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇంద్రధనస్సు పేరుతో దివ్యాంగులకు ప్రత్యేక పథకాలు ప్రకటించిన నేపథ్యంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఫరూక్ ను సంఘం ప్రతినిధులు శాలువాతో సత్కరించి కూటమి ప్రభుత్వ దివ్యాంగుల పథకాలకు హర్షం ప్రకటించారు. సంఘం ప్రతినిధులకు మంత్రి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించిన దివ్యాంగుల ఇంద్రధనస్సు పథకాలు రాష్ట్రంలో దివ్యాంగుల అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం, సబ్సిడీ రుణాలు పునరుద్ధరించడం, ప్రత్యేక కళాశాలలు, క్రీడా ప్రాంగణాలు



నిర్మించడం, దివ్యాంగ భవనాలు ఏర్పాటు చేయడం, స్థానిక సంస్థలు, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ లో దివ్యాంగులకు నామినేటెడ్ విధానంలో ప్రాతినిధ్యం కల్పించడం దివ్యాంగుల భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్ దివ్యాంగులకు మూడువేల నుండి ఆరు వేలకుకు పెంచిన విషయం గుర్తు చేశారు. టిడ్కో గృహాలలో గ్రౌండ్ ఫ్లోర్ లో దివ్యాంగులకు ఇల్లు కేటాయిస్తామని, దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల అభివృద్ధికి



తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య మాట్లాడుతూ నంద్యాల జిల్లాగా ఏర్పడినప్పటికీ, దివ్యాంగుల శాఖ కార్యాలయం కర్నూలు ఉమ్మడి జిల్లాకు కలిపి ఒకటే కర్నూలులో ఉన్నదని, నంద్యాలలో జిల్లా దివ్యాంగుల శాఖ కార్యాలయం ఏర్పాటు చేసి అధికారులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య లతోపాటు సంఘం ప్రతినిధులు హనీ ఖాన్, కరీముల్లా, లయన్స్ క్లబ్ సభ్యులు వాసు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ను బలోపేతం చేయాలి.

**జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 6,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో రక్త కొరత రాకుండా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కమిటీ సభ్యులను సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కమిటీ నూతన సమావేశం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ (కేసీ కెనాల్ కాంపౌండ్) లో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు రాజకుమారి గణియా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రక్త కొరత రాకుండా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ యూనిట్లను, ప్రతి కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ బృందాలను ఏర్పాటు చేసి దాదాపు లక్ష మంది విద్యార్థులను రెడ్ క్రాస్ సభ్యులుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై శిక్షణ ఇచ్చి రెడ్ క్రాస్ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విపత్కర పరిస్థితుల్లో సేవలందించేందుకు రెడ్ క్రాస్ వాలంటీర్ సైన్యాన్ని సిద్ధం చేయాలని, వైద్యుల సహకారంతో చెంచు గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రెడ్ క్రాస్ సభ్యత్వాలను విస్తృతంగా పెంచాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ఈ సమావేశంలో చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ అరుణకుమారి, ఉస్మాన్ భాషా, పేరు సోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాకృష్ణ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించండి

**- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):**
నల్లి, ఇతర కీటకాల ద్వారా సంక్రమించే స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో స్క్రబ్ టైఫస్ వ్యాధి నియంత్రణపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ మల్లీశ్వరి డిఎంహెచ్వో వెంకటరమణ రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు శ్రీనివాసరావు రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాకుండా గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం లక్షణాలు కనబడిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్క్రబ్ టైఫస్ అని పిలిచే ఈ వ్యాధి



చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వస్తుందని, ముఖ్యంగా పొలాలు, గడ్డి ప్రదేశాలు, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఈ పురుగులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని డాక్టర్లు కలెక్టర్ కు నివేదించారు. తెలిపారు. చిగ్గర్ కాటు వేసిన ప్రదేశంలో నల్లని మచ్చ (ఎస్కార్) కనిపించడం ఈ వ్యాధికి ప్రత్యేక లక్షణమన్నారు. 5 రోజులకుపైగా జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, బలహీనత, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే స్క్రబ్ టైఫస్ అనుమానం కలుగుతుందని, రక్త పరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు. ఈ వ్యాధి పూర్తిగా నయమయ్యేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్సీసైక్లిన్ లేదా అజిత్రోమైసిన్ వంటివి వైద్యుల పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. వ్యాధి నివారణలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమైనందున ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. పొలాలు, గడ్డి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పూర్తిచేతుల చొక్కాలు, పూర్తి ప్యాంట్లు, మూసివున్న బూట్లు ధరించి జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో నేలపై కూర్చోవడం తప్పనిసరి అయితే గుడ్డ లేదా పరుపు ఉపయోగించాలని, ఇళ్ల చుట్టూ గడ్డి, పొదలు తొలగించి శుభ్రతను కాపాడాలన్నారు. అలాగే గ్రామ పరిసరాల్లో మైట్ నివాసాలను తగ్గించేందుకు అవసరమైన చోట కీటకనాశకాలు ఉపయోగించాలని సూచించారు. స్క్రబ్ టైఫస్ వ్యక్తి నుంచి వ్యక్తికి పాకదని, ఇది పూర్తిగా చిగ్గర్ కాటు ద్వారా మాత్రమే వస్తుందని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జ్వరం ఎక్కువ రోజులు కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే సంప్రదించి అవసరమైన చికిత్స పొందేలా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పాణ్యం ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 6, ( రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాఎం బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కల్లూరు ఇందిరమ్మ కట్ట నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించిన పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

# పలు అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 6, ( రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజు,కల్లూరు అర్బన్ 21 వ వార్డు ఎన్జీవోస్ కాలనీ, %FCI% కాలనీ-2 లొ ఒక కోటి 40 లక్షల విలువ గల సీసీ రోడ్లు,సీసీ డ్రెయిన్లు, %ఔదీవీ% రోడ్డు,20 వ వార్డ్ వాసవి నగర్, జయరాం నగర్ లో 50 లక్షల విలువ గల సీసీ రోడ్,26 వ వార్డ్ సవరమ్మ కాలని లో 82 లక్షల



విలువ గల, సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం,35 వ వార్డ్ ఉమా మహేశ్వర నగర్,కల్లూరు ఎస్టేట్ నాగుల కట్ట నందు 67 లక్షల విలువ గల %ఔదీవీ% రోడ్డు బీటీ రోడ్డు భూమి పూజ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమం లో నగర మున్సిపల్ కమిషనర్ పి విశ్వనాథ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఓర్వకల్లు మండలం కన్వీనర్ బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,క్లస్టర్ ఇంచార్జీ చరణ్ కుమార్ యాదవ్, బిసన్న, వెంకట స్వామి,శ్రీను,రవి,సతీశ్, రవి ప్రకాష్ రెడ్డి, ఏళ్ల నాగన్న, కొటేశ్ గౌడ్,రాములమ్మ,మరియు మున్సిపల్ అధికారులు సచివాలయం ఉద్యోగులు,కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారతదేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో కాన్సర్ వ్యాధి గుర్తింపు, నివారణకు చర్యలు.

**ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి బోయ కులస్థులను ఎస్. టీ జాబితాలో చేర్చాలని రెండు ప్రయివేట్ బిల్లులు లోక్ సభలో పెట్టిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రవేశపెట్టిన ప్రవేటు బిల్లుకు లోక్ సభ స్పీకర్ అనుమతి.**




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 6,(రిపబ్లిక్ న్యూస్):** సెంట్రల్ ఇన్ ట్యూట్ ఆఫ్ కాన్సర్ డీటేక్షన్ అండ్ ప్రీవెన్షన్ స్థాపన కోసం శనివారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రవేటు బిల్లును ప్రవేశపెట్టడానికి లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను అనుమతి కోరగా అనుమతి లభించింది. ఈ సందర్భంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాలలో జిల్లా కేంద్రంతో పాటు భారతదేశం అంతటా ఉన్న అన్ని జిల్లాల్లో కేంద్రాలతో క్యాన్సర్ గుర్తించడం, నిరోధించడం. క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడం గురించి అవగాహన కల్పించడానికి, క్యాన్సర్ స్క్రీనింగ్, గుర్తింపు, నివారణను సరసమైన నిర్ణయం తీసుకురావడానికి వాటికి సంబంధించిన విషయాల కోసం అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలుగా వాల్మీకి బోయలను చేర్చడానికి, దానితో అనుసంధానించబడిన విషయాల కోసం రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి తాను అనుమతి కోరుతున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను కోరారు. లోక్ సభ స్పీకర్ అనుమతి ఇస్తూ అనుకూలంగా వచ్చిన సభ్యులు. వ్యతిరేకత వ్యక్తం చేయని సభ్యులు. నా అభిప్రాయం ప్రకారం, అవును అనే దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోబడిందని లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా అవును అనే దానికి అనుకూలంగా, అనుమతి ఇవ్వబడిందని ప్రకటించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# మాజీ ఎమ్మెల్యే శ్రీ చంటి క్రాంతి కిరణ్ జన్మదినం

**అందోల్ ప్రతినిధి డిసెంబర్ 6 ( రిపబ్లిక్ న్యూస్)**




సందర్భంగా ఈరోజు జోగిపేట పట్టణంలో నియోజకవర్గం BRS పార్టీ అధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు భారీ బర్త్ డే కేక్ కట్ చేసి ఒక్కరి ఒకరు తినిపించి అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా మాజీ AMC చైర్మన్ డి బి నాగభూషణం మాజీ ఎంపిపి రామ గౌడ్ BRS సీనియర్ నాయకులు చాపల వెంకటేశం మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత స్థానిక ముద్దు బిడ్డ మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ గారి జన్మదినం సందర్భంగా ఆయనకు నియోజక వర్గం BRS జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తున్నాం అయనకు భగవంతుడు అయూరారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ప్రజల శ్రేయస్సు కొరకు నియోజక వర్గం అభివృద్ధి కోసం ఆయన మరిన్నీ ఉన్నత పదవులు అధిష్టించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో డి. వీరభద్ర రావు, సార శ్రీధర్, బిర్ల శంకర్, పత్తి వీరేశం, ఆకుల శంకర్, పుర్ర సంతోష్, మోగులయ్య, దాసరి దుర్గేశ్, ఉస.నాగరాజు, శంకర్ రావు, సటికే రాజు, దిలిఫ్ జైన్, యం.డి. గోరె, రఫిక్, బబ్లూ, ఇమ్రాన్ ఖాన్, పోచయ్య, పరిపూర్ణం, కొడేకల్ నర్సింలు,డి. శివ, జగదీష్ తదితరులు భారీ సంఖ్యలో కార్య కర్తలు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా



**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 6( రిపబ్లిక్ న్యూస్)**



ఈరోజు జోగిపేట పట్టణంలో BRS పార్టీ నాయకులు ఘన నివాళి జోగిపేట అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాజీ AMC చైర్మన్ డి బి నాగభూషణం మాజీ ఎంపిపి రామ గౌడ్ BRS నాయకులు అల్మాయి పేట మోగులయ్య మాట్లాడుతూ ప్రజలందరికి సమాన హక్కులు మరియు స్వేచ్ఛ గా జీవించే హక్కును కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ గారు అని కొనియాడారు అందరం రాజ్యంగ విలువలు కాపాడాలని అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో %దీ=ూ% నాయకులు డి వీరభద్ర రావు చాపల సార శ్రీధర్, బిర్ల శంకర్, వుస నాగ రాజు, పూర్ర సంతోష్, ఆకుల శంకర్, ధిలిఫ్ జైన్, శంకర్ రావు, పోచయ్య, పరిపూర్ణం, నర్సింలు, ఎండీ గోరె, రఫిక్, బబ్లూ, ఇమ్రాన్ ఖాన్, డి. శివ, జగదిష్ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినా ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**రాయికల్ పట్టణం డిసెంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ గ వర్ధంతి సందర్భంగా జగిత్యాల తహసిల్ చౌరస్తా లో మహనీయుడికి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ వర్ధంతి జరుపుకోవడం ఆయన చేసిన రాసిన రాజ్యాంగం ప్రపంచంలో అత్యుత్తమ మైనది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ కమిషనర్ స్పందన అంబేద్కర్ సంఘ సభ్యులు,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారక్క మహాజాతరకు మూడు రోజులు సెలవు ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి...

### -టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...

**రాయికల్ పట్టణ%శీ% డిసెంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)**



తెలంగాణా 2026 జనవరి 29, 30, 31 తేదీలలో జరగనున్న సమ్మక్క–సారక్క మహాజాతరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులు సాధారణ సెలవు ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన వినతి పత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల కు ఒకసారి జరిగే ప్రపంచంలో అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క–సారక్క జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు జీవం పోసే ఆధ్యాత్మిక మహోత్సవమనిఈ జాతరలో తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కోటి మందికి పైగా భక్తులు పాల్గొంటారని, ఇది రాష్ట్ర సామాజిక ఐక్యతను, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబించే గొప్ప సందర్భమని పేర్కొన్నారు అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబాలతో సహా ప్రజలు ఈ జాతరలో పాల్గొనడానికి ముందుగానే ఏర్పాట్లు చేసుకొంటారని పని–వ్యవహారాలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం మూడు రోజులు సాధారణ సెలవు ప్రకటించాలని, ఈ నిర్ణయం తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించినట్లుగా, రాష్ట్ర సంప్రదాయాలకు ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను ప్రతిబింబించినట్లుగా ఉంటుందని తెలిపారు సమ్మక్క–సారక్క జాతర పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వాసం, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకుంటుందని వేల్పుల స్వామి యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాయికల్లో అభినవ శబరిమల గా పేరుగాంచిన అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

### - చేన్నమనేని నివేదిత కృష్ణారావు సాయప్ప చారిటబుల్ ట్రస్ట్





**రాయికల్ పట్టణం డిసెంబర్06, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో వైదిక నిర్వహణ బ్రహ్మశ్రీ మునుగోటి సత్యనారాయణ శర్మ శ్రీ సాయి సుధీర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం కన్నుల పండుగ జరిగింది స్థానిక అయ్యప్ప దేవాలయం నుంచి ప్రత్యేక రథంపై స్వామివారిని గాంధీ చౌక్ నుండి హనుమాన్ టెంపుల్ మార్కెట్ బస్టాండ్ మీదుగా ప్రధాన వీధుల్లో ఊరేగించారు అనంతరం పట్టణ శివారులో ఉన్న పెద్ద చెరువుకు స్వామిని తీసుకెళ్లి చక్రస్నానం, స్వామికి అభిషేకం చేయించారుపట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కన్యస్వాములు గురు స్వాములు చేసిన నృత్యాలు పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి, ఇట్టి కార్యక్రమంలో గురు స్వాములు చెంగలి గంగాధర్, శ్రీరాముల సత్యనారాయణ, సింగని రమేష్, పారుపల్లి శ్రవణ్,బుక్య రాకేష్, మహిపాల్, మచ్చ శ్రీధర్, గుర్రాల సాయి, మచ్చ సందీప్, మచ్చ సుదర్శన్, సాంబారు శ్రీనివాస్, కటికే సతీష్, సునీల్, రాచకొండ వెంకటేష్, మరియు కన్య స్వాములు అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు గాజేంగి నందన్న

**రాయికల్ పట్టణం డిసెంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ నుండి స్థానిక తహశీల్దార్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందన్న పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు జై భీమ్ అంటూ నినాదాలు చేశారు...

అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నందన్న కాంగ్రెస్ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిబంధనలను గౌరవింప చేయబడే విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందన్న ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటున్న కాంగ్రెస్ శ్రేణులు యావత్ సమాజం అందరూ కూడా అంబేద్కర్ను గౌరవించడం అంటే రాజ్యాంగాన్ని గౌరవించడం భారత పౌరులు ఎవరైనా కానీ ఆ రాజ్యాంగాన్ని గౌరవించపడ్డప్పుడు మాత్రమే మనం డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని గౌరవించినట్టు భావించాల్సి ఉంటుంది

ప్రపంచంలో భారతదేశం అగ్ర దేశంగా పరిణిపిస్తుంది అంటే బాబా సాహెబ్ అంబేద్కర్ అందించినటువంటి భారత రాజ్యాంగం ఫలితమే అని చెప్పక తప్పదు

భారతదేశంలో మనం అనుభవించే ఫలాలు అవి ఏవైనా అవన్నీ కూడా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఆనాడు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానానికి అనుగుణంగా రాజ్యాంగంలో పొందుపరచడం మన అదృష్టం



విద్య వైద్యం మన రాజ్యాంగం కల్పించబడినటువంటి హక్కు విద్య వైద్యంతో పాటుగా సామాజిక న్యాయం కూడా ప్రధానంసమాజంలో వెనుకబాటు తనానికి గురవుతున్నటువంటి యొక్క దళితులు గిరిజనులు అల్ప సంఖ్యాక వర్గాలు బలహీనవర్గాలు అందరికీ కూడా వారికి సామాజిక న్యాయం కల్పింపచేయబడే దిశగా ప్రత్యేకమైన రిజర్వేషన్ సౌకర్యాలు బాబాసాహెబ్ అంబేద్కర్ దూర దృష్టితో పొందుపరచడంతోనే ఆ ఫలాలు అన్ని కూడా మనం పొందగలుగుతున్నాంబిఆర్ అంబేద్కర్ యొక్క ఆలోచనలు గౌరవింప చేయబడే విధంగా మనందరం కూడా ప్రతిజ్ఞ తీసుకోవాలిఈ ప్రతిజ్ఞ మనం నిలబెట్టుకో గలగడం బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల మనకున్న గౌరవానికి చిహ్నంగా భావించాలిభారతదేశ ప్రజలమైన



మేము రాజ్యాంగంను మేము అత్యంత పవిత్రతో గౌరవిస్తామని ఆ మహనీయుని ఆలోచన ప్రతిరూపం అయిన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విధేయత విశ్వాసంతో ఉంటామని రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక ప్రజాస్వామిక సౌమ్య వాద విలువలు రక్షించుకోవడానికి ప్రజలందరి సాంఘిక ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి భావ ప్రకటన విశ్వాస ఆరాధనలో స్వేచ్ఛను కాపాడుకోవడానికి దేశ సమైక్యతను సమగ్రతను స్వతంత్రాన్ని ప్రజల మధ్య సౌభ్రాతృత్వాన్ని గౌరవించుకోవడానికి అంకితం అవుతామని భారత రాజ్యాంగమునకు మూల సూత్రాలకు భారత రాజ్యాంగానికి విగాథం కలిగించే విధంగా ప్రవర్తించే పాలకులు ప్రభుత్వాలపై ప్రజా పోరాటాలకు సిద్ధమై మా రాజ్యాంగాన్ని మాకు మేము గా రక్షించుకుంటామని ఆ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాంభారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు

# ఎన్నికల సందర్భంగా మద్యం డబ్బులు పంచితే కేసులు

### రాయికల్ ఎఫ్ఎస్టి టీం అధికారి దాసరి పద్మయ్య వెల్లడి

**రాయికల్ పట్టణం, డిసెంబర్ 06,( రిపబ్లిక్ న్యూస్)**

స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా రాయికల్ మండలాన్ని అన్ని విధాల గ్రామాలలో ఎలాంటి మద్యం కానీ ఉచిత సరుకులు కానీ గ్రామాల నుండి రాయికల్ వచ్చు మార్గంలో ఎవరైనా 50 వేల రూపాయలు కానీ ఎక్కువ తెచ్చిన వారిని తీసుకు వెళ్లిన వారిని తగిన ఆధారాలు చూపించాలని ఎఫ్ ఎస్ టి అధికారి దాసరి పద్మయ్య తెలిపారు లేనియెడల అట్టి డబ్బులు ప్రభుత్వానికి జమ చేస్తామని ఏ సామను తీసుకెళ్లిన బిల్లు తెచ్చుకోవాలని ఏం చేయాలో లేనియెడల అట్టి సామాన్లు మేము జప్తు చేస్తామని వాటిని గ్రామాలలో ఉచిత పంపిణీ చేస్తారని అలాగే మద్యం కూడా పెద్ద మొత్తంలో తీసుకెళ్తే అట్టి మద్యాన్ని జప్తు చేస్తామని అన్నారు

యువకులు సైకిల్ మోటార్లపై డబ్బు కాని మద్యంకాని



తీసుకెళ్తే అ మద్యాన్ని బండిని మోటార్ సైకిల్ జప్తు చేస్తామని అన్నారు గ్రామాలకు ఉచితంగా డబ్బులు కానీ వస్తువులు కానీ మద్యం కానీ ఉచితంగా ఇస్తున్నారని తెలిస్తే మేము వారిపై కేసులు నమోదు చేస్తామని ఎవరైనా మా నెంబర్ పై ఫోన్9177337339 చేస్తే మేము వచ్చి వాటిని సిజ్ చేస్తూ అభ్యర్థిపై కేసు పెడతామని శాంతియుతంగా గ్రామాలలో సర్పంచులను వార్డ్



మెంబర్లను ఎన్నుకోవాలని ఈ నిబంధన డిసెంబర్ 14 రాత్రి తొ ముగుస్తుందని తెలిపారు మా టీం లో రాయికల్ పోలీస్ స్టేసన్ బాగా అనుభవం వున్నా పోలీస్ అధికారి తిరుపతి అలాగే గ్రామ పంచాయతీ అధికారి నరేష్ ఉన్నారని 24 గంటలు రాయికల్ మండలాన్ని చుట్టి వస్తున్నామని ఈ సందర్భంగా దాసరి పద్మయ్య తెలిపారు

# విజలాపురం గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు దళిత నాయకులు బిజెపి నాయకులు జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి...

**(రిపబ్లిక్)(న్యూస్)**

సంఘసంస్కర్త, సామాజికవేత్త, సమ సమాజ నిర్మాణం కోసం, తన అంతిమ శ్వాస వరకు పోరాడి భారతదేశానికి అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకు అందించి, భారత దేశ ప్రజలకు మానవ హక్కులు ప్రసాదించిన ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతిని శాంతిపురం దళిత జేఏసీ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈరోజు భౌతికంగా లేకపోయిన ప్రపంచ దేశాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన్ని కొనియాడుతూ గుర్తు చేసుకున్నారు. సమాజంలో ఉన్నటువంటి కుల వివక్షత,అంటరానితనం,ఆర్థిక



దోపిడీ,అనిచివేత,శ్రమదోపిడి, వెలివేతలు, అవహేళనలు, కుల దురహంకార హత్యలు,జరుగుతున్నటువంటి సందర్భాలలో కుల మత లింగ జన్మస్థల భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ స్వతంత్రం సౌరాత్రుత్వం కల్పించిన మానవ శాస్త్రవేత్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని ప్రశంసలు కురిపించారు.. మన దారులు వేరైనా గమ్యం ఒక్కటేనని ఆ గమ్యం బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కలలుగన్న సమాజం కోసం కృషి చేయడమే మన ముందున్న ప్రధాన కర్తవ్యం అని తెలియజేశారు.. ఆ మహనీయుని తెలుసుకుంటూ జై భీమ్ నినాదాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి ఎంజి కుమార్ బాబు రెడ్డి వెంకటరమణ గౌడ్ భువన్ రెడ్డి సుబ్బయ్య నాగరాజు రామచంద్ర దేవరాజు సోమశేఖర్ హేమంత్ కుమార్ అంబేద్కర్ అభిమాని ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

# జవాన్ అమర వీరులకు అభిజ్ఞ హై స్కూల్ డొనేషన్

**హత్నూర :06డిసెంబర్ 2025(రిపబ్లిక్ న్యూస్ )**



దౌల్తాబాద్ గ్రాములో వున్నా అభిజ్ఞ హై స్కూల్ నుండి జవాన్ అమర వీరులకు తన వంతు డొనేషన్ గ సహాయం స్కూల్ విద్యార్థులు అందరూ కలసి చేసి పద్మజశ్రీ జిల్లా రేవన్యు అధికారికి 14,436/- రూపాయలు చెక్ ను అందచేశారు ముఖ్య అతిధులుగా ప్రిన్సిపాల్ మేడం మరియు ప్రిన్సిపాల్ సార్ గారు మరియు స్కూల్ యాజమాన్యం రామకృష్ణ సార్ మరియు పద్మశ్రీ టీచర్ లు పాల్గొన్నారు కలెక్టర్ రేట్ లో పద్మజ శ్రీ మేడం గారు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు ఇలాంటి చేయాలనీ ప్రోత్సహించారు సంగారెడ్డి జిల్లాలో చదువులో కానీ డిప్లెన్లో కానీ మొదటి స్థానములో గుర్తించ పోతున్న అభిజ్ఞ హై స్కూల్ అని పద్మజ శ్రీ చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు

# బోట్ల వనపర్తి సర్పంచ్ స్థానం ఏకగ్రీవం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్) డిసెంబర్ 6**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో బోట్ల వనపర్తి సర్పంచ్ స్థానం ఏకగ్రీవం అయ్యింది ఇక్కడ బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్వకెట్ సంగ రంజిత్ యాదవ్ సర్పంచి గా ఎన్నికయ్యారు ఆయన పై పోటీగా నామినేషన్ వేసిన మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్ పెంచాల రాజేశం మరో అభ్యర్థి తన నామినేషన్ పోటీ నుండి తప్పుకున్నారు దింతో రంజిత్ ఏకగ్రీవం అనివార్యమయ్యింది దింతో మండలంలో తొలి సర్పంచ్ స్థానం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో నిలిచింది మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు

# పీఎం శ్రీ స్కూల్స్ ఆటల పోటీలలో ఇటిక్యాల్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యర్థుల విజయము



**రాయికల్ పట్టణం,డిసెంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా కేంద్రం లొ స్వామి వివేక నంద మినీ స్టేడియం లో జిల్లాలోనీ 16 పీఎం శ్రీ స్కూల్ ఆటల పోటీలలో బాల బాలికలు కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో,100 ఎం టీ ర్ రన్, షాట్ పూటు, లాంగ్ జంప్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు ఈ ఆటల పోటీలలో ఇటిక్యాల మోడల్ స్కూల్ కబడ్డీలో బాలురు, బాలికలు ప్రథమ స్థానంలో, వాలీబాల్ లో బాలురు బాలికలు ప్రథమ స్థానంలో నిలిచి పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయ్యారూ అని ప్రిన్సిపాల్ పుదరి నర్సయ్య తెలిపారుమంచి ఫలితాలు సాధించడం లో మరియు విద్యార్థులకు మంచి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు వంగల కిషోర్ కుమార్ ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు

# సరే పల్లి గ్రామ సర్పంచ్‌గా రామచంద్రారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక.

## -గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.

## -ప్రజలే నా బలం నా బలగం . -గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి.

**అందోల్ డిసెంబర్ 6( రిపబ్లిక్ న్యూస్)**



చౌటకూర్ మండల పరిధిలోని సరే పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రామచంద్రారెడ్డి ని అధికారులు ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ప్రకటించారు. గ్రామ ప్రజల మద్దతుతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గ్రామంలో విశేష ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూఆ నమ్మకాన్ని ఎల్లవేళలా నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యకు ప్రజల వెంటే నిలబడి పరిష్కరించే బాధ్యత తనదే అన్నారు.సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు, వీధి లైట్లు వంటి అన్ని మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.గ్రామ ప్రజలే నా బలం నా బలగం అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ పార్టీ కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# డా, బి అర్ అంబేద్కర్ కి ఘన నివాళి





**హత్నూర :06 డిసెంబర్ 2025 (రిపబ్లిక్ న్యూస్ )**

కొన్యాల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా బి అర్ అంబేద్కర్ గారికి 69వ వర్ధంతి ఘనంగా నివాళి అర్పించారు బి అర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి కర్రోళ్ల సునీత గంగారాం మాట్లాతు ఆ మహనీయుడు మనకు స్వేచ్ఛను కల్పించారు మహనీయుడు మనకు కల్పించిన సేవలు మార్వాలేనివి మనకు ఓటు హక్కు కల్పించారు ఒక ఆయుధని కల్పించారు అని మాట్లాడారు ఈ కార్యక్రమలో అంబేద్కర్ యూత్ యువజన నాయకులు బి అర్ ఎస్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గుర్రం రత్నాకర్





**రాయికల్ పట్టణం డిసెంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘ ఆధ్వర్యంలో డా, బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా రాయికల్ అల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేయడం జరిగింది మరియు ప్రభుత్వ హాస్పిటల్ లో పెషేంట్స్ కీ పండ్లు పంపిణి చెయ్యడం జరిగిందిపట్టణ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించి పట్టణ కమిటీకి సహాయ కార్యదర్శిగా శ్రీ లింగంపల్లి రాజేష్న పట్టణ కమిటీ సోషల్ మీడియా కన్వీనర్గా సందెల విక్రమ్ అలియాస్ అజ్జుగార్ల నియమిస్తున్నట్టు రాయికల్ పట్టణ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు గుర్రం రత్నాకర్ ప్రకటించినారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ మరంపల్లి సాయికుమార్ మాజీ సర్పంచ్ బాపురాపు నరసయ్య ఇంద్రాల రాజిరెడ్డి పట్టణ కమిటీ ముఖ్య సభ్యులు అందరూ పాల్గొన్నారు జై భీమ్ జై జై భీమ్ అందరికి ధన్యవాదాలు తెలిపారు

# స్థానిక పోరులో.. ఏకగ్రీవం

## -కాంగ్రెస్ సర్పంచ్ గా నలుగురు..- బిఆర్ఎస్ సర్పంచ్ గా ముగ్గురు



**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 6( రిపబ్లిక్ న్యూస్)**సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో రెండవ విడతలో నేటితో ముగిసిన సర్పంచ్ వార్డు మెంబెర్స్ నామినేషన్స్ విత్ డ్రా ప్రక్రియ శనివారంతో ముగిసింది. ఈ ప్రక్రియలో భాగంగా చౌటకూర్ సరాఫ్ పల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రామచంద్రారెడ్డి ఏకగ్రీవం..మూడు మెంబెర్స్ ఏకగ్రీవం ఏడు వార్డులకు ఎన్నిక బరిలో ఉన్నారు.అందోల్ మండలం కొండారెడ్డి పల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి కేతవత్ హెూంసింగ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పుల్కల్ మండలం లక్ష్మీసాగర్ తండా బిఆర్ఎస్ అభ్యర్థి ఉప్పరి లక్ష్మన్ ఏకగ్రీవం..ఎనిమిది వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.పుల్కల్ మండలం మిన్పూర్ తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రామావత్ శంకర్ ఏకగ్రీవం వార్డులకు ఎన్నిక అయ్యారు.పుల్కల్ మండలం రాయిపాడ్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మ్యాతరి రాజు ఏకగ్రీవం..మూడు వార్డులు ఏకగ్రీవం ఐదు వార్డులకు ఎన్నిక జరగనుందని.. వట్ పల్లి మండలం పల్వట్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి న్యాలకంటే రాణి మహిపాల్ రెడ్డి ఏకగ్రీవం..ఎనిమిది వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.రాయికోడ్ మండలం కుస్నూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రాజశేఖర్ గౌడ్ ఏకగ్రీవం..బరిలో వార్డు సభ్యులు ఉన్నారని వారికి ఎన్నికలు జరగనున్నాయని ఆయా గ్రామపంచాయతీలో ఎన్నికలు ముగిసే వరకు ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# రాయికల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి.






**రాయికల్ పట్టణం డిసెంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి అనిఅదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారుఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి పరిశీలించారుఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారుపోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడి తో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారుమహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధి గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారుఅనంతరం అల్లిపూర్ గ్రామం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారుఅదనపు ఎస్పీ గారి వెంట డిఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్ ఎస్.ఐ సుధీర్ రావు ఉన్నారు.

# ఆక్షన్ పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, ఘనంగా నివాళులు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 6( రిపబ్లిక్ న్యూస్)**

ఈరోజు మనకు రాష్ట్రం వచ్చిందన్న , స్థానిక సంస్థలలో అందరికీ రిజర్వేషన్ ఫలాలు దక్కుతున్నాయంటే అది కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పున్నమి అని రాష్ట్ర జడ్పిటిసి ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు లు, అందోల్ జడ్పిటిసి ఖాదిరాబాద్ రమేష్ అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరినారాయణ వర్మ .రామ్ రెడ్డి మాజీ ఎంపిటిసి సాటికి రాజుగారు డీలర్ జంబుల మోషయ్య గారు, పెద్దలు జిత్తు రెడ్డి గంగారాం,వేమయ్య ఇంకా గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నాయకులు



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 06 రిపబ్లిక్ న్యూస్**



భారత స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుబడిన మహానేత,దీన జనుల పట్ల ఆశాజ్యోతి, ప్రాతఃకాల స్మరణీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవనం నందు పలు సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు జరిగాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో బ్యాంకు రెడ్డప్ప వివరించారు .చౌడేపల్లి మండలంలో నిర్వహించబోయే కార్యక్రమాలను గురించి అంబేద్కర్ భవనంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ సమన్వయకర్త వసంతపల్లి సురేష్, డాక్టర్ మహేష్ కుమార్,శెట్టిపేట శంకరప్ప ,సొరకాయల సురేష్ , ఉత్తరాది హరిప్రసాద్,బస్టాండ్ శేఖర,కృష్ణమూర్తి, కొత్తపల్లి మనీ, మదనపల్లి రమణ, కూరపర్తి శ్రీనివాసులు, కృపామని, రెడ్డి ప్రసాద్, గుట్ట రెడ్డి, వాసు, వేణుగోపాల్ ,నక్కా సురేష్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బోయకొండపై దుష్ప్రచారాలు మానుకోవాలి

## - సొంత లాభం కోసం నిరాధార ఆరోపణలు వద్దు - బోయకొండ పవిత్రతను దెబ్బతీయద్దు

**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 06 రిపబ్లిక్ న్యూస్**



ఇటీవల కాలంలో కొందరు వ్యక్తులు శక్తి క్షేత్రం బోయకొండపై దుష్ప్రచారాలు చేస్తున్నారని నిరాధార ఆరోపణలు మానుకోవాలని బోయకొండ ఆలయ మాజీ కమిటీ సభ్యుడు జంపాల శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు సుబ్రహ్మణ్య నాయుడు లు అన్నారు. శక్తి క్షేత్రం బోయకొండలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అయితే ఇటీవల ఎన్నికల పరిశీలకుడిగా వచ్చిన రాష్ట్ర పాల ఏకిరేల చైర్మన్ నాగేశ్వర్ నాయుడు పలు దుష్ప్రచారాలకు తెరతీసారని ఖండించారు. ఆయన సొంత బంధువు అయిన రామకృష్ణ తప్పుడు రికార్డులు సృష్టించి అమ్మవారి ఆదాయానికి గండి కొట్టే ప్రయత్నం చేస్తుండగా ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అడ్డుకున్నాడని దాదాపు రూ 80 లక్షల వరకు అమ్మవారికి నష్టం వాటిల్లకుండా చేశారని అక్కసుతో అమ్మవారి ఆలయంలో ఎలాంటి అవినీతి జరగకపోయినప్పటికీ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడుగా వచ్చిన నాగేశ్వర్ నాయుడు దృష్టికి ఇలాంటి సమస్యలు వస్తే పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలి కానీ నేరుగా రాష్ట్ర కార్యాలయం దృష్టికి తీసుకెళ్లడం సమంజసం కాదన్నారు. బంధు వర్గానికి పెద్దపీట వేసి బోయకొండ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఫిర్యాదులు చేయడం పార్టీ క్రమశిక్షణ కు భంగం వాటిల్లుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఫోన్ ద్వారా బెదిరించి తన సొంత బంధువు రామకృష్ణకు మేలు చేకూర్చే విధంగా బెదిరించిన రాష్ట్ర పాల ఏకిరిల చైర్మన్ నాగేశ్వర్ నాయుడు పై పార్టీ అధిష్టానం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.లేనట్లయితే పార్టీకి వారు ద్రోహం చేసిన వారు అవుతారని అన్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికలకు వచ్చిన ఆయన ప్రశాంతంగా ఉన్న మండల తెలుగుదేశం పార్టీలో గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని కలసి మెలసి ఉన్న నాయకులు మధ్య చిచ్చు రేపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాబు నాయుడు, విజయభాస్కర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ వెంకటరమణ ,గడ్డంవారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ముని వెంకటప్ప, పవన్ కుమార్ ,కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# “ఆంధ్రప్రదేశ్లోప్రత్యేక కమిషన్‌తో బీసీ కులగణన చేపట్టాలి”

**అంబేద్కర్ గారి రాజ్యాంగ340 ఆర్టికల్ స్ఫూర్తితోనే బీసీలకు న్యాయం. -బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం దామాషా ప్రకారం అందాలి.**

**బీసీ జన గణన పూర్తి అయిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి. -- బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు.**






**మదనపల్లి 06 డిసెంబర్,( రిపబ్లిక్ న్యూస్ )** స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతులకు దామాషా రిజర్వేషన్ల అమలుకు ముందస్తుగా విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని నేడు మదనపల్లెలో బహుజనసేన ఆధ్వర్యంలో జరిగిన బిసి సదస్సులో నేతలు ఉద్ఘాటించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు గారి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముందుగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి 69వ వర్ధంతి నివాళిని అర్పించి,బీసీ బిల్లు కోసం, బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రంలో

సాయి ఆచారి ఆత్మాహుతి చేసుకొని చనిపోవడం విచారం వ్యక్తం చేశారు.

భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ముందుచూపుని కొనియాడి ఆర్టికల్ 340 ని, ఆర్టికల్ లక్ష్యాలను గుర్తు చేసుకుని సదస్సును ప్రారంభించారు.

ఈ సదస్సులో వక్తలు బీసీ నాయకులు డివి రమణ గారు, బీసీ సంక్షేమ సంఘం తుడుం రెడ్డి బాబు గారు, బడిగించల చంద్రమౌళి గారు, ముస్లిం ఐక్యవేదిక సయ్యద్ గారు, మాట్లాడుతూ...

కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల తరహాగా రాష్ట్రంలోను జనగణనలో కులగణన చేపట్టాలని, ఆ దిశగా స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వీరు డిమాండ్ చేశారు.చర్యలు తీసుకోవాలని వీరు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యానికిగాను ప్రక్క రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి బీసీలకు దామాషా రిజర్వేషన్ల కీలకమైన చర్యలు అమలయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను వాయిదా వేయాలని వీరు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఈ సదస్సులో వివిధ రాజకీయ, బీసీ సంఘాల ప్రతినిధుల మాట్లాడారు. వెనుకబడిన తరగతుల సామాజిక-ఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేయడానికి, ఖచ్చితమైన ఆధారిత విధాన ప్రణాళిక కోసం ఒక ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని వీరు డిమాండ్ చేశారు. బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను అమలు చేయడం చాలా అవసరమని, అంకితమైన బీసీ కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించిన తర్వాత, వాస్తవ వెనుకబడిన తరగతుల జనాభాను ప్రతిబింబించే ఫలితాల ఆధారంగా, విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలో బీసీలకు దామాషా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉపాధిలలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికిగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నమూనా చేసిందని.. ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులు ఉన్న 42 శాతం బీసీల వాటా దక్కాలని ఒక పెద్ద చర్చే నడుస్తుందని వీరు సదస్సులో సభ్యులకు వివరించారు.

భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ గారు మాట్లాడుతూ...

కాక కాలెల్కర్, డిపి మండల్, మురళీధర్ రావు కమిషన్ సిఫార్సులు 52 శాతం పైగా బీసీలకు వాటా రావాలని ముందుగానే రిపోర్ట్స్ ఉన్న ఇంతవరకు అమలు జరగకపోవడం రాజకీయ కుట్రలో భాగమేనని వీరు అభిప్రాయపడ్డారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ, రాజ్యాంగ ఆమోదాలు ఎదురుచూస్తున్నప్పటికీ, అడ్డంకులు కొనసాగుతున్నప్పటికీ, బీసీలను రక్షించడానికి రాష్ట్ర స్థాయిలో నిర్ణయాత్మక కార్యనిర్వాహక చర్య సాధ్యమని పక్క రాష్ట్రాల తెగింపు చూసి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలని వీరు హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక సంస్థల ప్రస్తుత పదవీకాలం ఏప్రిల్ 2025 వరకు పొడిగించారని, రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా, ప్రభుత్వం షెడ్యూల్‌ను ముందుకు తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తోందన్నారు. 2026 జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని, ఈ సందర్భంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు, పెండింగ్‌లో ఉన్న అన్ని అడ్డంకులను మొదటి కుల జనాభా గణన ద్వారా పరిష్కరించాలని, దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని వీరు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దేశంలో ముందుగా.. కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లులను పరిష్కరించే దిశగా కృషి చేయాలని, ఈ కీలకమైన సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలను ముందుకు తీసుకెళ్లడం వల్ల రాష్ట్రంలోని బీసీ జనాభాలో దాదాపు 56 శాతం మందికి సామాజిక న్యాయం కొరవడుతుందని, రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర అంశాలలో కుల గణనను నిర్వహించడానికిగాను రాష్ట్ర కుల గణన కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని వీరు డిమాండ్ చేశారు.

ఈ బీసీ సదస్సులో... బీసీ నవ చైతన్య వేదిక నాగరాజు , బీసీ సంక్షేమ సంఘం మల్లిక , వాల్మీకి సంఘం పులిసిన ముత్తారాశి హరికృష్ణ గంపల గంగరాజు, కురువ సంఘం శివకుమార్ , మేదర సంఘం సుబ్బు మల్లికా, గాండ్ల సంఘం కృష్ణయ్య, వడ్డెర సంఘం, బీసీవై పార్టీ పాల రమేష్ యాదవ్ సిపిఐ కృష్ణప్ప సాంబ, బెస్త సంఘం రమణ, మహిళా నాయకురాలు మేరీ శ్రీదేవి , క్రిస్టియన్ సంఘాలు అబ్రహం మాథ్యూ, చేనేత సంఘం వీర భాస్కర్, రాయలసీమ విద్యార్థి సంఘాలు ఉత్తన్న లక్ష్మీపతి గారు, కుప్పం శివకుమార్, రెడ్డప్ప, బహుజన సేన నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, భాను ప్రకాష్, సొట్ట రెడ్డి శేఖర్,మావిళ్ళ వెంకటేష్, కుంటోళ్ల నరేష్, మహేష్ తదితరులు పెద్ద ఎత్తున బీసీ యువ నాయకులు పాల్గొన్నారు.

# “పీడిత ప్రజల హక్కుల ఉద్యమ సూరీడు అంబేద్కర్”

**పీలేరు 06,డిసెంబర్( రిపబ్లిక్ న్యూస్ )** ప్రపంచంలోని పీడిత ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన పోరాట యోదుడు భారత రత్న “డాక్టర్” బాబా అంబేద్కర్ 69 వర్ధంతి పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున పూలమాల వేసి ఘన నివాళి అర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతా భారతదేశంలో వేల ఎండ్లుగా కోనసాగుతున్న అనాగరిక వ్యవస్థపై అంతర్జాతీయ వేదికలపై గళమెత్తిన మేధావి,కులం మతం పేరుతో మనువాదులు ఈ దేశ మూల నివాసులపై సాగించిన అరాచాకాలు,అణచివేతలపై తిరుగుబాటు చేసిన ఉద్యమ ధీరుడు అయన జీవిత చరిత్రను చూస్తే ఈ దేశంలో ఎందరో ప్రజల హక్కుల కోసం, ఎన్నో వర్గాల అత్మగౌరవం కోసం నిరంతరం పోరాటం చేసిన గోప్ప మానవతవాది తన జీవితాన్ని పీడిత ప్రజల హక్కుల సాదన కోసం అంకితం చేసి తన సర్వస్వం కోల్పోయి మనకు హక్కులను సాదించిపెట్టిన త్యాగధనుడు తను చేసిన పోరాటాల అనుభవంతో ప్రతి కులానికి ప్రతి మతానికి ప్రతి వర్గానికి ప్రతి సంస్కృతికి గుర్తింపునిచ్చి సమాన అవకాశాలు రాజ్యాంగంలో కల్పించిన మహెూన్నతమైన వ్యక్తి మహ మేధావి బాబాసాహేబ్ అంబేద్కర్ అందరికి హక్కులు కల్పించిన ఆ మహనీయుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా మన జీవితాల్లో ఎప్పుడూ సూర్యుడులా ఉదయిస్తానే ఉంటాడని ఆ మహనీయునికి ఘనంగా నివాళి అర్పించారు కార్యక్రమంలో మాలమహానాడు సీనియర్ నాయకులు కె.మురగేష్, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్, ఎ.ఐ.టి.యు.సి,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు కె.నరసింహులు, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, ప్రజా సేవా సంఘం నాయకులు మచ్చా రెడ్డెయ్య,బి.సి.నాయకులు చక్కెర వెంకటరమణ,విజలాపురం చిన్న బాబు,మాలమహానాడు పీలేరు మండల కార్యదర్శి జెట్టి రాజశేఖర్,మాలమహానాడు మండల యువత అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్,సహాయ కార్యదర్శి అర్పింటి రెడ్డెప్ప,రమేష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు




## పిడిత ప్రజల హక్కుల ఉద్యమ సూరీడు అంబెడ్కర్

**“డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వర్ధంతి**

**- కుప్పం నియోజకవర్గం జనసేన నాయకులు ఘన నివాళి.**

**కుప్పం 06,డిసెంబర్( రిపబ్లిక్ న్యూస్ )** కుప్పం నియోజకవర్గం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతిని రామకుప్పం మండలం జనసేన నాయకులు అందరు కూడా రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి 69వ వర్ధంతిని ఘన నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ POC కాణిపాకం వరసిద్ధి వినాయక దేవాలయం డైరెక్టర్ Dr నరేష్ జనసేన పార్టీ రామకుప్పం మండల అధ్యక్షులు హరీష్ ఉపాధ్యక్షులు పవన్ కుమార్ AMC డైరెక్టర్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గారు, ప్రధాన కార్యదర్శి భాస్కర్ కార్యకర్తలు మునెప్ప, వినయ్, గిరి తదితరులు పాల్గొనడం జరిగింది.



## జిల్లా కేంద్రంగా రాజంపేటనే ప్రకటించాలి.

**-విద్యార్థులు ప్రజాసంఘాలు భారీ ర్యాలీ.**




**ఓబులవారిపల్లి డిసెంబర్ 6 రిపబ్లిక్ న్యూస్.**జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రైల్వే కోడూరులో శనివారం భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్థానిక రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది ప్రజలు నినాదాల తో హెూరెత్తించారు భారత విప్లవ మార్క్సిస్ట్ పార్టీ ఆర్.ఎం.పి.ఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి కామ్రేడ్ దాసరి జయచంద్ర ఈ ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ ర్యాలీలో కొనడం జరిగింది . ర్యాలీ స్థానిక రైల్వేకోడూరులోని టోల్‌గేట్ దగ్గర నుండి మండల తాసిల్దార్ కార్యాలయం వరకు జిల్లా కేంద్రంగా రాయచోటి వద్దని రాజంపేట జిల్లా కేంద్రం కావాలని వారు డిమాండ్ చేశారు, రైల్వే కోడూరు నుండి రాయచోటి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే రెండు బస్సులు మారవలసి వస్తున్నదని సమయం చాలా వృధా అవుతున్నదని సరైన సౌకర్యాలు లేవని రైల్వే సౌకర్యం లేదని, రాజంపేట ను జిల్లా కేంద్రంగా చేయడానికి ఈ పట్టణంలో అన్ని సదుపాయాలు ఉన్నాయని ర్యాలీలో నినాదాలు చేయడం జరిగింది అనంతరం తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు, రాజంపేట భౌగోళికంగా, చారిత్రకంగా, రవాణా పరంగా అన్ని విధాలా జిల్లా కేంద్రంగా ఉండటానికి అనువైన ప్రాంతమని ఈ సందర్భంగా వారు ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ దాసరి జయచంద్ర మాట్లాడుతూ ప్రజల డిమాండ్ న్యాయమైనదని, రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలనే ఈ పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించి, వెంటనే రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. వందలాదిమంది విద్యార్థులు విద్యార్థి నాయకులు రైల్వే స్టేషన్ నుండి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు అనంతరం రైల్వే స్టేషన్ నుండి ర్యాలీగా బయలుదేరిన విద్యార్థులు నేరుగా మండల తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని మేం రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ని డిమాండ్ చేస్తున్నామని మండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది స్థానిక ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేయడంతో రైల్వే కోడూరు పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ నిరసనతో తమ డిమాండ్ నెరవేరుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామ సచివాలయ పంచాయతీ భవనాల నిర్మాణానికి భూమి పూజ.






**ఓబులవారిపల్లి డిసెంబర్ 6 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు మండలం ఉప్పరపల్లె గ్రామపంచాయతీ గ్రామ సచివాలయ భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం శనివారం ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్,రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . స్థానిక నాయకులు ముక్కా రూపానందరెడ్డిని ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ని శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ముక్కా రూపానందరెడ్డి మాట్లాడుతూ ఉప్పరపల్లి ఉప్పరపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామ సచివాలయ, పంచాయతీ నూతనభవనాల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు

గ్రామ అభివృద్ధికి, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగవంతం అయ్యేందుకు ఈ కార్యాలయాల నిర్మాణం ఎంతోఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువై, పారదర్శకంగా సేవలు ప్రజలకు అందేలా ఈ నూతన భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకొస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే క్రమంలో ఈ సదుపాయాలు మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు.అనంతరం ప్రభుత్వ విప్

అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఉప్పరపల్లె గ్రామ అభివృద్ధి కోసం ఈ సచివాలయం, గ్రామ పంచాయితీ కార్యాలయాల నిర్మాణం మరో కీలక అడుగుపడిందని ప్రజలకు ప్రభుత్వ సేవలను త్వరగా, పారదర్శకంగా అందేలా అన్ని విభాగాల అధికారుల, సిబ్బంది పనితీరును మరింత బలోపేతం చేస్తామన్నారు,ఈ నేపథ్యంలోరైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్లడం మా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అయన పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారులు రెవెన్యూ అధికారులు పంచాయతీ సచివాలయ సిబ్బంది,కోడూరు నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రైమరీ నోటీస్ ప్రకటించారు డిక్లరేషన్ నోటీసులో దాచిపెట్టారు.







**ఓబులవారిపల్లి డిసెంబర్ 6 రిపబ్లిక్ న్యూస్.**

ముగ్గురాయికి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మంగంపేట గ్రామ డైంజర్ జోన్ వాసుల బాధలు దశాబ్దాలు గడుస్తున్నా వారిబాధలు తీరే దారే కనబడలేదు. వాళ్ళ ఆస్తులన్నీ లాక్కొని వారికి న్యాయం చేయాల్సిన జిల్లా, రెవిన్యూ అధికారులు, ఏపీఎండిసి సంస్థ యాజమాన్యం వాళ్లపట్ల కనికరం చూపి ఆదుకోవాల్సింది పోయి వారిని మీటింగుల పేరుతో పిలిచి బెదిరించి, బయపెడుతున్నారని అధికారుల తీరు మరీ దారుణంగా ఉంది.శనివారం ఓబులవారిపల్లి తహసీల్దార్ కార్యాలయం కు వచ్చిన బాది తులకు మండల తాసిల్దారు అధికారి నుంచి ఈ సంఘటనే ఎదురైంది. బాధితులు కార్యాలయం లోకి వెళ్ళగానే వారి సమస్య లు అడిగి తెలుసు కోవాల్చిన అధికారి తక్షణం ఇళ్ళు ఖాళీ చేసి వెళ్లకపోతే పోలీస్ లతో బయటకు నెట్టి వేయిస్తానని బెదిరించారన్నారు దీంతో బాధితులు మంగంపేట సర్పంచ్ సుధాకర్, గ్రామపెద్ద హరినాదరెడ్డి లు అగ్రహించడంతో ఒక్కసారిగా బాధితులు మొత్తం ఎలా ఖాళీ చేయిస్తారో, ఎవరొస్తారు రండి అని అందరూ మూకుమ్మడి గా ఎదురు తిరగడం తో తహసీల్దార్ యామిని కి నీళ్లు నమిలే పరిస్థితి వచ్చిదని తక్షణమే సానుకూలంగా చర్చలకు తాసిల్దార్ వచ్చిందన్నారు దీంతో హరినాదరెడ్డి మాట్లాడుతూ పి. ఎన్. ప్రకటించిన రెవిన్యూ అధికారులు డి. ఎన్. దాచిపెట్టడం ఏమిటన్నారు. బాధితుల ఆస్తులన్నీ తీసుకొని, వారికి తగినంత పరిహారం అందించి అన్నివసతులు కల్పించాల్సిన అధికారులు, మాపై వత్తిడిలు తెచ్చి బయపెట్టడం దారుణమన్నారు. డంపింగ్ కింద నానా అవస్థలు పడుతుంటే గిరిజనులను పట్టించు కోలేదన్నారు. ఇ లాంటి దాష్టికాని కి దిగుతున్న అధికారులు దయ చూపి డైంజర్ జోన్ బాధితులను ఆదుకోవాలని హరినాదరెడ్డి కోరారు. దీంతో తహసీల్దార్ ఇది నాపరిధిలో లేదని పై అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ సమావేశం లో ఏపీఎండీసీ చీఫ్ ప్రాజెక్ట్ అధికారి గోపినాధ్ పాల్గొనడం జరిగింది

## మదనపల్లె జిల్లా ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే షాజహాన్ బాష....



**మదనపల్లి ( రిపబ్లిక్ న్యూస్)06 డిసెంబర్ 2025**

మదనపల్లె ఆర్టీసీ డిపో 1, 2 డిపోల ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగుర్ వలి ఆద్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషను గౌరవంగా సన్మానం జరిగింది.మదనపల్లె జిల్లా ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషకు ధన్యవాదాలు తెలుపుతూ మదనపల్లి జిల్లా కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని అలాగే అన్ని విధాలుగా బ్రిటిష్ కాలం నాటి నుండి పరిపాలన కొనసాగిస్తున్నారని, వ్యాపార అభివృద్ధి అభివృద్ధి కోసం అనువైనదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 06 రిపబ్లిక్ న్యూస్**

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఎంఈఓ లు కేశవరెడ్డి, తిరుమలమ్మ లు అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రం నందు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు ఎప్పుడు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోరాదన్నారు వారు చదువుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ప్రభుత్వం కల్పించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు అనంతరం ఆటల పోటీలు నిర్వహించి పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరత్నమ్మ ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి ఐ ఈ డి ఎస్ ఉపాధ్యాయులు అశోక్ కుమార్ ,భవిత, ఉపాధ్యాయులు రామ్మోహన్, నరేష్ ,రోజా, ఎంఆర్సి సిబ్బంది వసంత ,జ్యోతి, లావణ్య, మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నాలుగు వరుసల బైపాస్ రోడ్డు మంజూరు చేయండి....

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వినతి....

**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) డిసెంబర్ 6**

అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని,కేవలం ఏడు కిలోమీటర్ల ప్రయాణానికి 30 నిమిషాలకు మించిన సమయం పడుతోందని,ఈ సమస్య పరిష్కారం కోసం మదనపల్లెకు నాలుగు వరుసల బైపాస్ రోడ్డును మంజూరు చేయాలని,ఇది మూడు రాష్ట్రాల ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని లోక్ సభా పక్షనేత,రాజంపేట ఎంపీ పీవీ.మిథున్ రెడ్డి కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విన్నవించారు.న్యూఢిల్లీలో మంత్రి నితిన్ గడ్కరీని మిథున్ రెడ్డి కలిశారు.దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో లేఖను అందించారు.లేఖ ఇవ్వడంతోపాటు మదనపల్లె పరిస్థితులను మంత్రికి స్వయంగా మిథున్ రెడ్డి వివరించి రోడ్డును మంజూరు చేయాలని కోరారు. జాతీయ రహదారి - 42 నుంచి (మదనపల్లె - అనంతపురం రోడ్డు) మదనపలె పట్టణంలోకి వచ్చి బెంగళూరు రోడ్డులోకి వెళ్లాలంటే ప్రయాణం చాలా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు.కదిరిరోడ్డు నుంచి బెంగళూరు రోడ్డు ఏడు కిలోమీటర్లు ఉండగా పట్టణంలో వాణిజ్య కార్యకలా



పాలు,ట్రాఫిక్ రద్దీ,జనసమ్మర్ధం కారణంగా రాకపో కలకు తీవ్ర ఇబ్బందులు పడతున్నారని చెప్పారు. నీరుగట్టువారిపల్లెలో ఆసియాలోనే పెద్ద టమాటా మార్కెట్ ఉండటం,ఇక్కడి నుంచి ఉత్తర,దక్షిణ భారతానికి ఎగుమతులు నిత్యం ఉంటాయని,వందల సంఖ్యలో లారీలు వచ్చి పోతున్నందున ట్రాఫిక్ నియంత్రణ కష్టం సాధ్యంగా ఉందన్నారు.మామిడి, వేరుశనగ,చింతపండు,పట్టు వస్త్రాల వ్యాపారంతో రద్దీ తీవ్రంగా ఉంటోందని తెలిపారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కదిరిరోడ్డు నుంచి బెంగళూరురోడ్డు (కర్ణాటక వెళ్లే మార్గం) మీదుగా చెన్నైకి వెళ్లే పలమనేరు (పుంగనూరురోడు) మార్గాన్ని కలుపుతూ నాలుగు వరుసలతో బైపాస్ నిర్మిస్తే..పలమనేరు రోడ్డులోకి కలిసే చోట ఇప్పటికే కదిరిరోడ్డు నుంచి బైపాస్ రోడ్డు ఉందని,ఈ రోడ్డు అందులో కలిసి పోతుందని వివరించారు.దాంతో మదనపల్లె పట్టణం చుట్టూ బైపాస్ రోడ్డుతో ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు కర్ణాటక రాజధాని బెంగళూరు,తమిళనాడు రాజధాని చెన్నై,ఆధ్యాత్మిక రాజధాని తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు ఎంతో సౌకర్యంతో పాటు సమయం ఆదా అవుతుందని,మదనపల్లె పట్టణ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వివరించారు.ఈ బైపాస్ ను 15 కిలోమీటర్ల మేర నిర్మాణం చేయాల్సి ఉంటుందని,దీనిపై గతంలోనే లేఖ ఇచ్చానని గుర్తు చేస్తూ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపి బైపాస్ రోడ్డును మంజూరు చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన యువకులు





**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) డిసెంబర్ 6** రామసముద్రం మండలం అంబేద్కర్ సర్కిల్ వద్ద రాజ్యాంగ రూప శిల్పి భారత రత్న సామజిక ఆర్థిక రాజకీయ,సమానత్వ సృష్టి కర్త బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది.దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడని,దళిత, మహిళా,కార్మిక హక్కుల కోసం పోరాడిన వ్యక్తి.కుల వివక్ష నిర్మూలనకు, సామాజిక సమానత్వానికి, మరియు అణగారిన వర్గాల సాధికారతకు తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.బడుగు, బలహీనవర్గాలకు భారతదేశంలో రక్షణ కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలహీన వర్గాల రిజర్వేషన్ కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. పేద వర్గాలు కొంతమేర అభ్యున్నతి సాధించారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే.నేటి సమాజంలో యువకులు ఆయన మార్గంలో నడుచుటకు కొన్ని రకాల హక్కులు మనకు కల్పించాలని, రాజ్యాంగం అందరికీ సమానమేనని అంబేద్కర్ లాంటి మేధావి భారతదేశంలో పుట్టడం గర్వకారణం అని వారిని ఈ రోజున మరించుకోవడం భారత పౌరులుగా మన బాధ్యత అని ఆయన అడుగుజాడల్లో నడవాలని,అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.భారత జాతి ఉన్నంతకాలం అంబేద్కర్ ను గౌరవించుకోవాల్సిన బాధ్యత ఉంది తెలిపారు.ఎస్సీ ఎస్టీ,బిసి మైనారిటీ,బలహీన వర్గాలు యువకులు కలిసి నివాళులర్పించారు. ఈరోజు ఆయనను స్మరించుకుంటూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# బైక్ రైడర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

### తల్లిదండ్రుల సమక్షంలో దిశా నిర్దేశం -ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు

### ఇది రిపీట్ అయితే కఠిన చర్యలు బైక్ రైడర్లకు హెచ్చరిక

**సత్యసాయి ప్రతినిధి, డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):**

బైక్ రైడర్లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించి ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు హెచ్చరించారు.

రెండు రోజుల క్రితం పెనుగొండ హైవేపై బైక్ రైడింగ్ నిర్వహించిన ద్విచక్ర వాహనాలను పెద్ద ఎత్తున పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. శనివారం సాయంత్రం పెనుగొండలోని సర్కిల్ కార్యాలయ ఆవరణంలో పట్టుబడిన బైక్ యువత తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ బాబయ్య ఉరుసు మహెూత్సవాలకు ఎక్కువగా కర్ణాటక ప్రాంతంలోనే గౌరీబిదనూరు హిందూపురం ప్రాంతాల నుండి యువత బైకులలో వస్తున్నారని, అయితే బైక్ రేసింగ్ లకు ఎవరైనా పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందన్నారు. వీటిపై గౌరీబిదనూరు వరకు అవగాహన కల్పించామని , బాబయ్య స్వామి ఉరుసుకు విచ్చేసి మీరు ఉత్సవాలను చూసుకొని వెళ్లాలి తప్ప బైక్ రేసింగ్ చేయడం చట్టపరంగా నేరమన్నారు.బైక్ రేసింగ్ వల్ల ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని , రాత్రి 11 ,12 గంటల సమయంలో రేసింగ్ చేసిన బైకులను సీసీ కెమెరాలు ద్వారా అటువంటి వాటిని గుర్తించి పట్టుకోవడం జరిగిందన్నారు. మునుముందు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి హెల్మెట్



లైసెన్సు లేకపోతే ఫైన్లు వేయడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.

**రేసింగ్ కు పాల్పడకుండా అవగాహన**

పెనుగొండ బాబయ్య దర్గా ఉరుసు మహెూత్సవాలలో భాగంగా పోలీసులు బందోబస్తు నిర్వహించడమే కాకుండా బైక్ రేసింగ్ కట్టడి చేసేందుకు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటల నుంచి మరసటి రోజు ఉదయం 7 గంటల వరకు ఎవరెవరు రేసింగ్ పాల్పడుతున్నారు వాహనదారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు గుర్తించి అటువంటి బైక్స్ సీజ్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటివరకు 102 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని , పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు అన్ని పత్రాలు సమగ్రంగా ఉన్న వాటికి ఫైన్లు వేసి పంపించడం జరుగుతుందని, మిగిలిన బైకులు కూడా వారి తల్లిదండ్రులను తీసుకువస్తేనే బైకులు రిలీజ్ చేస్తామని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. హెల్మెట్ లైసెన్సు రేసింగ్ కు పాల్పడకుండా అవగాహన కార్యక్రమంలో కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పెనుగొండ డిఎస్పీ గారితో పాటు ఆరుగురు సిఐలు, 8 మంది ఎస్ఐలు, 50 మంది సిబ్బంది ఓవర్ నైట్ విధుల్లో ఉంటూ ఈ బైక్ రైడర్ లను పట్టుకోవడంలో కృషిచేసిన వారందరిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప, సిఐ రాఘవన్, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ళ దగ్ధం కేసులో సిఐడి అధికారుల సోదాలు...



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) డిసెంబర్ 6**

మదనపల్లి జిల్లాలోని మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధం కేసులో %A%1 నిందితుడు రైస్ మిల్ మాధవ రెడ్డి ఇంట్లో సీఐడి అధికారులు సోదాలు చేపట్టారు.శనివారం వేకువ జాము నుండే అధికారులు మాధవ రెడ్డి ఇంట్లో అణు వణువును సోదాలు చేస్తున్నారు.అయితే మాధవ రెడ్డి మాత్రం అందుబాటులో లేడని సమాచారం.తిరుపతి నుండి వచ్చిన సీఐడి డిఎస్పి వేణు గోపాల్, సీఐలు రాజ కుమార్, రంగస్వామి,మదనపల్లి వన్ టౌన్ ఎస్సైలు శివకుమార్, అన్సర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

## భూసేకరణను త్వరగా పూర్తి చేయండి -బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్





**అనంతపురం విద్యుత్తు, డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. నగరంలో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం, అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %డ% ఐటి) పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు.

**20 ప్రాంతాల్లో 111 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ల ఏర్పాటు**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ,ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్తు పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో క్లిన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %డ% ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, ఎం, ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్పి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ పిడి శివశంకర్, డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకలు.. జనసేన నేతల సందడి





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ డిసెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**జనసేన పార్టీ సీనియర్ నాయకులు దోమకొండ అశోక్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థులుగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్రైస్తవుల పవిత్ర బోధన లతో పాటు క్యారల్స్, కేక్ కటింగ్ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి పాల్గొన్న ప్రజలు మంచి స్పందన చూపారు. వేడుకల సందర్భంగా పాల్గొన్న నాయకులు ఐక్యత, సేవా భావం, ప్రేమ, శాంతి సందేశా లను ప్రజలకు అందించారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

**హైదరాబాద్,, డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. గత వక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కాంకెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటూ వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్



**అమరావతి,డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే దృఢ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషిని అభినందనీయమని ప్రశంసించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసేలా నిర్వహిస్తున్న మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు.

### ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల



**అమరావతి,డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నియామకంతో పాటు అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను కూడా ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఆంగ్ల భాష వాడకాన్ని నియంత్రించి, తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు వాడకం ఏ స్థాయిలో ఉందో తనిఖీలు చేసే అధికారాన్ని సంఘానికి కల్పించింది. తనిఖీల అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. తెలుగు భాష వినియోగంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అధికార భాషాభివృద్ధికి అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కూడా ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరించింది.

# బాల్య వివాహం చట్టరీత్యా నేరం

## బాల్ వివా ముక్ భారత్ 2025 -100 డేస్ క్యాంపెయిన్









**డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** నస్పూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ నిర్మల వసంత కుమారి హెచ్ఎం గారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం కాబట్టి మీరందరూ దీని దృష్టిలో ఉంచుకొని బాల్య వివాహాలు చేసుకోకూడదు మీ తల్లిదండ్రులు పిల్లలకు పెళ్లి నిర్వహించిన వెంటనే ఫిర్యాదు చేయగలరు లేదా మా దృష్టికి తీసుకువచ్చిన మేము తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు ఎస్ ఎం భాష హెడ్ కానిస్టేబుల్ శక్తి టీం వారు మాట్లాడుతూ శక్తి ఆప్ ఎలా డౌన్లోడ్ చేసుకోవాలో అలాగే మీరు ప్రమాదంలో ఉన్నప్పుడు ఆ శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి ప్రతి ఒక్క అమ్మాయి దగ్గర మొబైల్లో శక్తి యాప్ ఉండాలి గ్రామ మహిళ పోలీస్ భారతి గారు మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వాటి గురించి వివరించారు అలాగే మీకు ఎవరైనా ఇబ్బంది కలిగించిన వెంటనే సచివాలయం నందు మాకు కంప్లైంట్ ఇవ్వగలరు మీ భవిష్యత్తును మేము కాపాడుతాము అని హామీ ఇచ్చారు కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక గారు మాట్లాడుతూ బాల్య వివాహాలు వద్దు బంగారు భవిష్యత్తు ముద్దు అనే పెద్దలు అన్నారు కాబట్టి మీరందరూ చక్కగా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని నీ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత మీ చేతిలో ఉంది మీరు ఏం అవ్వాలో ఇప్పుడే నిర్ణయించుకోండి ఆ నిర్ణయంతోనే మీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నిర్మల వసంత కుమారి హెచ్ఎం గారు అలాగే ప్రధాన ఉపాధ్యాయులు శక్తి టీం వారు ఎస్ ఎం భాష హెడ్ కానిస్టేబుల్ చిన్న రాజు కానిస్టేబుల్ అలాగే గ్రామ మహిళ పోలీస్ భారతి రంగవేణి మాధవి గారు అలాగే అంగన్వాడి టీచర్ బేగం పర్వీన్, కళావతి, అనురాధ, ఆశా వర్కర్ ప్రశాంతి, కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక గారు, ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి గారు, సోషల్ మొబిలైజర్ రామాంజనేయులు గారు అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పురుషుడిపై మహిళ అత్యాచారం

### మహారాష్ట్రలో విచిత్ర ఘటన

**పూణె, డిసెంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):** మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు అత్యాచారం చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే నీపై అత్యాచారం కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.